Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10


ఆదివారం, జూన్ 22, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## రాహుల్ గాంధీ డిమాండ్‌ను తిరస్కరించిన ఈసీ



న్యూఢిల్లీ: మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లలోని ఫుటేజ్ విడుదల చేయాలన్న డిమాండ్‌ను కేంద్ర ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఓటర్ల గోప్యతా హక్కును పరిగణనలోకి తీసుకోవడంతో పాటు చట్టపరమైన ఆటంకాల కారణంగా వాటిని బహిరంగపర్చలేమని తేల్చి చెప్పింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సీసీ ఫుటేజీలు బహిరంగపర్చాలని ప్రతిపక్షాల డిమాండ్లు చేస్తున్న సంగతి తెలిసిందే. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పదే పదే డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అయితే ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి.








## శభాష్ లోకేశ్

విశాఖపట్నం: యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంలో కీలకపాత్ర పోషించిన రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి లోకేశ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమం నిర్వహణలో లోకేశ్



# ఉప్పొంగిన యోగసంద్రం

- నెలరోజుల ముందే పక్కా ప్రణాళిక
- సమన్వయంతో కదిలిన సమస్త శాఖలు
- మంత్రులు, ఉన్నతాధికారులు ఇక్కడే బస
- నలుమూలల నుంచి బస్సుల సేకరణ
- జన సమీకరణలో కనిపించిన ఎమ్మెల్యేల శ్రద్ధ

(విశాఖపట్నం:ఒకవైపు ప్రశాంతంగా నీలి సముద్రం మరోవైపు ఉప్పొంగిన జన సముద్రం. ఇదీ శనివారం ఉదయం విశాఖలో పరిస్థితి. పక్కా ప్రణాళిక నెల రోజుల శ్రమ సమష్టి కృషి యోగాంధ్రను సూపర్ సక్సెస్ చేశాయి. అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అత్యధికులతో యోగాసానాలు వేయించి గిన్నిస్ రికార్డు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ప్రధాని నరేంద్రమోదీ కోరిక మేరకు ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నంలో నిర్వహించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. మూడు లక్షల మందితో ఈ కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు నెల రోజుల ముందు ప్రణాళిక అందించారు. కేంద్ర మంత్రిత్వ శాఖ ఆయుష్‌విభాగం నేతృత్వంలో పనులు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నోడల్ అధికారిగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ తిరుమల కృష్ణబాబుకు బాధ్యతలు అప్పగించింది. అమరావతిలో సీనియన్ ఐఏఎస్ అధికారులు వీరపాండ్యన్, మల్లికార్జున, రామసుబ్బారెడ్డి, కూర్మనాథ్, గోపాలకృష్ణ, గోవిందరావులను విశాఖపట్నం పంపించింది. వీరంతా అప్పుడప్పుడు వస్తూ చివరివారం రోజులు మాత్రం ఇక్కడే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పది రోజుల ముందు కాకినాడ నుంచి శ్రీకాకుళం జిల్లా వరకూ జాయింట్ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు, ఐటీడీఏ

- మిగతా 2వ పేజీలో



## రేపు వాళ్ల బాగోతాలు బయటపెడతా

- శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి
- గ్రానైట్ వ్యాపారిని బెదిరించిన కేసులో అరెస్ట్
- సొంత పూచీపై విడుదల చేసిన కాజీపేట కోర్టు
- నాపై కేసులు పెడితే ఏకే 47లా వస్తా
- సీఎంకు అన్ని పనుల్లో 20 శాతం కమీషన్లు
- మంత్రి సీతక్క ఇసుక దందా, కడియం కబ్జాలు
- ఎమ్మెల్యే నాగరాజు పోస్టింగ్‌ల దందా

హైదరాబాద్: గ్రానైట్ వ్యాపారిని బెదిరించిన కేసులో హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని హనుమకొండలోని సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. ఎమ్మెల్యే దుబాయ్ వెళ్తున్నారని సమాచారం అందుకున్న పోలీసులు శనివారం తెల్లవారుజామున శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. గత ఏప్రిల్ 21న హనుమకొండలోని ఎన్‌జీవోఎస కాలనీకి చెందిన గ్రానైట్ వ్యాపారి కట్ట మనోజ్‌రెడ్డి భార్య ఉమాదేవి కౌశిక్‌రెడ్డిపై కేసు పెట్టారు. తన భర్తను కౌశిక్‌రెడ్డి రూ.50 లక్షలు ఇవ్వాలని బెదిరించారని,

## దేశ మహిళలకు ఇదేనా కాంగ్రెస్ ఇచ్చే గౌరవం

- గిరిజన మహిళపై దాడి.. తీవ్రంగా స్పందించిన కేటీఆర్
- బూర్గంపాడులో గిరిజన మహిళపై దాడిని ఖండించిన కేటీఆర్
- ఇది ముఖ్యమంత్రి పాలన తీరుకు నిదర్శనమని విమర్శ
- ఇలాంటి సీఎం ఉంటే రాజ్యాంగం ఎలా అమలవుతుందని ప్రశ్న
- రాహుల్, ప్రియాంక, ఖర్గేలకు కేటీఆర్ సూటి ప్రశ్నలు

2లో



## గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టింది

**బీఆర్ఎస్ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్న మంత్రి పొంగులేటి**

- రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా 10,725 రెవెన్యూ సదస్సులు
- మొత్తంగా 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ
- ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 67 వేల వినతులు
- దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం





## మేకిన్ ఇండియాతో చైనాకే లాభం.. మనకు నష్టం

- పదేళ్లలో చైనా నుంచి రెట్టింపైన దిగుమతులు
- నినాదాలు ఇవ్వడంలో మోదీ హిట్
- పరిష్కారాలు చూపడంలో ఫట్
- రాహుల్ గాంధీ ధ్వజం

వాయిస్ టుడే

ఆదివారం,
జూన్ 22, 2025

# ఉప్పొంగిన యోగసంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పీవోలకు యోగాంధ్ర డ్యూటీ వేశారు. వారు కూడా ఇక్కడే ఉండి విధులు నిర్వహించారు. పోలీసులు, ఇతర అధికారులు అంతా కలిసి మొత్తం 25 వేల మంది బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమానికి ముందుగా రూ.60 కోట్ల వ్యయం అనుకున్నా చివరకు రూ.75 కోట్లు అయిందని చంద్రబాబు వెల్లడించారు. యోగాంధ్ర వంద శాతం విజయవంతం కావాలని సీఎం ఆదేశించడంతో రాష్ట్ర మంత్రులు అంతా విశాఖపట్నంలోనే మకాం వేశారు. ఇన్‌చార్జి మంత్రి వీరాంజనేయస్వామి, అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు, నారాయణ ఎవరికి వారు సమీక్షలు నిర్వహించారు. సీఎం చంద్రబాబు ఐదు రోజుల ముందు విశాఖపట్నం వచ్చి సమీక్షించారు. ఆర్‌కే బీచ్ నుంచి భీమిలి వరకూ సుమారు 30 కిలోమీటర్ల పొడవున 326 కంపార్ట్‌మెంట్లు ఏర్పాటుచేశారు. 3.26 లక్షల మంది ఈ కార్యక్రమంలో ఆసనాలు వేసేందుకువీలుగా రోడ్డుపై పచ్చ తివాచీ పరిచారు. పర్యవేక్షణ కోసం బీచ్ రోడ్డులో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుచేశారు. సీసీ టీవీ కెమెరాలు 2,500కు పైగా ఈ మార్గంలో అమర్చారు. జనసమీకరణకు పది వేల బస్సులను సమీకరించారు. వర్షాకాలం కావడంతో అనుకోని విధంగా వర్షం పడితే కార్యక్రమం రద్దు కాకుండా ఉండేందుకు ప్లాన్ బీ కూడా సిద్ధం చేసుకున్నారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానాన్ని దీనికోసం సిద్ధం చేసి... టెంట్లు వేశారు. వరుణుడు కరుణించడంతో శుక్రవారం



సాయంత్రమే 25వేల గిరిజన విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేయించారు. శనివారం ఉదయం వర్షం లేకపోవడంతో బీచ్ రోడ్డులో కార్యక్రమమూ నిర్విఘ్నంగా సాగింది. విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అందరినీ సమన్వయం చేసుకుంటూ సీఎంఓ నుంచి సూచనలు తీసుకుంటూ కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషిచేశారు. తొట్లకొండపై ప్రత్యేక కార్యక్రమం పెట్టి బౌద్ధులను ఆహ్వానించారు. వచ్చిన వారందరికీ యోగాంధ్ర టీ షర్టులు, ఆసనం వేయడానికి అవసరమైన యోగా మ్యాట్లు అందించారు. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం సమకూర్చింది. యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ కోసం బీచ్ రోడ్డును విశాఖ నుంచి భీమిలి వరకూ గల బీచ్‌రోడ్డును మూడు రోజుల ముందే ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నారు. బీచ్ రోడ్డులో రాకపోకలు నిషేధించారు. దాంతో అటు వైపు వెళ్లేవారంతా జాతీయ రహదారిపైకి మళ్లడంతో ఒకరోజు ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీనిపై తీవ్రస్థాయిలో నగర ప్రజల నుంచి విమర్శలు వచ్చాయి. దాంతో పోలీసు అధికారులు ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించుకొని పదివేలబస్సులు రోడ్డుపైకి వచ్చినా ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు ప్రతాప్‌రావు జాదవ్, రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, శ్రీభరత్ వేదికపై ఆశీనులయ్యారు. రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్, డోలా బాలవీరాంజనేయస్వామి, బీసీ జనార్దన్ రెడ్డి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కిందన రెండో కంపార్టుమెంట్‌లో కూర్చొని ఆసనాలు వేశారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు తమ నియోజకవర్గాల ప్రజలతో కలిసి కేటాయించిన కంపార్టుమెంట్లలో ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ చేతుల మీదుగా పోస్టల్ స్టాంపు విడుదల చేశారు. విశాఖలో ఆర్‌కే బీచ్ నుంచి భీమిలి వరకూ ప్రజల కోసం 326 కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేసి ఒక్కో దాంట్లో వేయి మందిని అనుమతించారు. అయితే, అంచనాకు మించి అధికంగా జనం రావడంతో అక్కడ స్థానం దక్కక చాలామంది వెనుతిరిగారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచే పది వేల బస్సుల్లో జనాలను తీసుకువచ్చారు. అయితే, లోపల స్థానం దక్కక కొందరు వెనుతిరిగి వెళ్లిపోయారు. ఆర్కే బీచ్ వేదిక వద్దకు ప్రధాని మోదీ 6.30 గంటలకు వస్తారనే అంచనాతో, దానికి గంట ముందే ప్రజలంతా కంపార్ట్‌మెంట్లకు చేరేలా ప్లాన్ చేశారు. దీనికి అటు శ్రీకాకుళం నుంచి ఇటు పాయకరావుపేట వరకు జనసమీకరణ చేశారు. ప్రతి నియోజకవర్గానికి 300కు తక్కువ కాకుండా బస్సులు కేటాయించి జనాలను రాత్రి రెండు గంటల నుంచే తరలించే ఏర్పాట్లు చేశారు. విశాఖ నగరంలో కూటమి ఎమ్మెల్యేలుప్రతి కార్యకర్తకు ఉదయం మూడు గంటలకు ఫోన్లు చేసి, బయలుదేరాలని కోరారు.

## శభాష్ లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

చొరవ, పనితీరు గురించి తెలుసుకున్న ప్రధాని మోదీ వేదికపైనే ఆయనను అభినందించారు. యోగాంధ్ర విజయవంతంలో లోకేశ్ పాత్ర మరువలేనిదన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ఏ విధంగా జనంలోకి తీసుకెళ్లగలమో గత నెల, నెలన్నర రోజులుగా ఆయ న చేసి చూపించారని కొనియాడారు. ఆయనను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కాగా, విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన మంత్రుల సబ్ కమిటీలో లోకేశ్ కీలక సభ్యుడు. పది రోజుల ముందే విశాఖపట్నం వచ్చి ఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక హాలులో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును పరిశీలించారు. సమీక్ష నిర్వహించేందుకు ఐదు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ వచ్చినప్పుడు కూడా ఆయనతో పాటు వచ్చి సమీక్షలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులకు జన సమీకరణపై పలు సూచనలు చేశారు.

## గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టింది



గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, దానిని ప్రక్షాళన చేసి పారదర్శకమైన పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో శనివారం ఆయన హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 14న 'భూ భారతి' చట్టాన్ని ఆవిష్కరించారని, ఈ చట్టాన్ని దశలవారీగా అమల్లోకి తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా మూడు విడతల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టగా, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో జూన్ 3 నుంచి 20 వరకు మిగిలిన ప్రాంతాల్లో సదస్సులు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులను నిర్వహించామని, వీటి ద్వారా ప్రజల నుంచి 8.58 లక్షల దరఖాస్తులు అందాయని మంత్రి వెల్లడించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు రాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 61 వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48 వేలు, నల్గొండ జిల్లాలో 42 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ఒకరోజు ముందే ఆయా గ్రామాల్లో రైతులకు, ప్రజలకు ఉచితంగా దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వెళ్లి ఎలాంటి రుసుము తీసుకోకుండా దరఖాస్తులు స్వీకరించారని వివరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు కూడా అందజేశామన్నారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తుల్లో 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, మిగిలిన వాటిని కూడా వీలైనంత త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

## రేపు వాళ్ల బాగోతాలు బయటపెడతా

ఎమ్మెల్యేతో తన కుటుంబానికి ప్రాణభయం ఉందని సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కౌశిక్‌రెడ్డిపై బీఎన్ఎస సెక్షన్లు 308(2), 308(4), 352 కింద కేసు నమోదు చేశారు. తనపై అక్రమ కేసు పెట్టారని, ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కౌశిక్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. దీనిపై విచారించిన హైకోర్టు బీఆర్ఎస్ బహిరంగ సభ అయ్యే వరకు కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేయవద్దని, విచారణ కొనసాగించవచ్చని పేర్కొంది. అయితే, శనివారం తెల్లవారుజామున కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు.. సుబేదారి ఠాణా కు తరలించారు. వరంగల్ ఎంజీఎంలో వైద్య పరీక్షలు నిర్వహించి కాజీపేట రైల్వేకోర్టుకు తీసుకెళ్లారు. ఇరుపక్షాల వాదనలు విన్న జడ్జి నాగలీల సుస్మిత వ్యక్తిగత పూచీకత్తుపై కౌశిక్‌రెడ్డికి బెయిల్ మంజూ రు చేశారు.

**సీఎం దిష్టిబొమ్మ దహనం.. తీవ్ర ఉద్రిక్తత**

కౌశిక్‌రెడ్డి అరెస్టు హనుమకొండలో ఉద్రిక్తతకు దారి తీసింది. శనివారం ఉదయం 10 గంటలకు కౌశిక్‌రెడ్డిని సుబేదారి ఠాణాకు తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ లీగల్



టీంతో కలిసి పోలీసస్టేషన్‌కు చేరుకున్నారు. కౌశిక్‌రెడ్డితో మాట్లాడేందుకు సీఐ రంజిత్ నిరాకరించడంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలోనే హుజూరాబాద్ నుంచి భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చాయి. వినయ్‌భాస్కర్‌తో పాటు పార్టీ కార్యకర్తలు కౌశిక్‌రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి మధ్యాహ్నం పోలీసస్టేషన్‌కు చేరుకున్నారు. కౌశిక్‌రెడ్డిని వైద్య పరీక్షల నిమిత్తం ఎంజీఎంకు తరలిస్తున్న క్రమంలో గులాబీ శ్రేణులు అడ్డుకునే ప్రయత్నం చేశాయి. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. 'సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని అక్రమ కేసులు పెట్టినా కేసీఆర్ నాయకత్వంలో ఏకే 47లా తయారై వస్తా. సీఎం ప్రతీ పనిలో 20 శాతం కమీషన్లు తీసుకుంటున్నారు. మంత్రి సీతక్క ఇసుక, క్వారీ దందా.. ఎమ్మెల్యే కడియం శ్రీహరి భూ కబ్జాలు.. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పోలీస్ పోస్టింగ్‌ల దందాలు.. అన్నీ బయటపెడతా.. రేపు తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం పెట్టి సాక్ష్యాలతో వెల్లడిస్తా" అని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి కాజీపేట రైల్వే కోర్టులో బెయిల్ వచ్చిన తర్వాత ఆనందంతో కౌశిక్‌రెడ్డి కంట తడిపెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా చివరికి న్యాయమే గెలిచిందన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికొదిలేసి, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని హరీశ్‌రావు విమర్శించారు. రైతుల నుంచి ప్రజాప్రతినిధుల వరకు అందరినీ కేసులతో వేధిస్తున్నారని ఎక్స్ వేదికగా విమర్శించారు.

## దేశ మహిళలకు ఇదేనా కాంగ్రెస్ ఇచ్చే గౌరవం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళపై జరిగిన దాడి అత్యంత అమానుషమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ దురదృష్టకర సంఘటన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనా విధానానికి, పరిపాలన తీరుకు అద్దం పడుతోందని ఆయన విమర్శించారు. ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇటువంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగితే రాష్ట్రంలో రాజ్యాంగం, చట్టబద్ధమైన పాలన ఎలా అమలవుతుంది?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళల భద్రత, గిరిజనుల హక్కుల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం పైనా కేటీఆర్ విమర్శలు సంధించారు. "రాహుల్ గాంధీ దేశ ప్రజలకు ఇస్తున్న హామీ ఇదేనా? ప్రియాంక గాంధీ దేశంలోని మహిళలకు ఇలాంటి గౌరవాన్నే కోరుకుంటున్నారా? కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రస్తావించే సమానత్వం అంటే ఇదేనా?" అంటూ ఆయన వరుస ప్రశ్నలు వేశారు. బూర్గంపాడు ఘటన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బయటపెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని జేసీబీలతో పెకలించేయాలి: తీన్మార్ మల్లన్న

తెలంగాణ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మరోమారు సంచలన వ్యాఖ్యలతో వార్తల్లోకెక్కారు. హైదరాబాద్ నగరంలోని ప్రముఖ కేబీఆర్ పార్క్ పేరును తక్షణమే మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కేబీఆర్ పార్క్ వద్ద కొందరు బీసీ నాయకులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ, ప్రస్తుతమున్న కాసు బ్రహ్మానందరెడ్డి పేరును తొలగించి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కేబీఆర్ పార్క్ పేరును వెంటనే తొలగించి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలి. ఒకవేళ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టకపోతే, ఆ పని మేమే పూర్తి చేస్తాం" అని స్పష్టం చేశారు. అంతేకాకుండా, కేబీఆర్ పార్క్ ముందు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## మేకిన్ ఇండియాతో చైనాకే లాభం.. మనకు నష్టం

న్యూఢిల్లీ: భారత్‌లో చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా'తో మన దేశానికి ఎలాంటి లాభం లేకపోగా చైనాయే ఎక్కువగా లాభపడిందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్రంగా విమర్శించారు. 2014 తర్వాత భారత్‌లో తయారీ రంగం జీడీపీలో 14 శాతానికి పడిపోవడం, చైనా నుంచి దిగుమతులు రెట్టింపు కావడాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రధాని మోదీ నినాదాలు ఇవ్వడంలో మాస్టర్ అని.. పరిష్కారాలు చూపడంలో కాదని రాహుల్ ఎద్దేవా చేశారు. శనివారం రాహుల్ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్'ఖాతాలో ఒక పోస్ట్‌పెట్టారు. 'మేక్ ఇన్ ఇండియా పరిశ్రమల బూమ్‌కి మోదీ సర్కార్ హామీ ఇచ్చింది. అయితే తయారీరంగం ఎందుకు చరిత్రలో కనీవినీ ఎరుగని స్థాయికి దిగజారింది? యువత అత్యధిక స్థాయిలో నిరుద్యోగాన్ని ఎదుర్కొంటోంది. చైనా నుంచి దిగుమతులు రెట్టింపయ్యాయి. నినాదాలు ఇచ్చే కళలో మోదీ విపరీతమైన నైపుణ్యం సాధించారు. కానీ పరిష్కారాలు చూపడంలో ఘోరంగా విఫలమయ్యారు"అని రాహుల్ విమర్శించారు.

**అంతా అసెంబ్లింగ్**

ఢిల్లీలో ప్రముఖమైన ఎలక్ట్రానిక్స్ విక్రయ దుకాణ సముదాయం అయిన నెహ్రూ ప్లేస్‌ను రాహుల్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి మొబైల్ రిపేర్ టెక్నీషియన్స్ అయిన సైఫ్, శివమ్‌లతో కొద్దిసేపు మాట్లాడారు. సంబంధిత వీడియోనూ 'ఎక్స్'లో రాహుల్ షేర్‌చేశారు. ""నిజం ఏంటంటే.. ఇతర దేశాల నుంచి విడిభాగాలను దిగుమతి చేసుకుంటున్నాం. వాటికి బిగించే అసెంబ్లింగ్ పనిచేస్తున్నాం. అంతేగానీ ఇక్కడ ఉత్పత్తిచేయట్లేము. అందుకే మన కారణంగా చైనా లాభపడుతోంది. చైనా ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రానిక్ మార్కెట్‌గా వెలుగొందుతోంది. ఇంతపెద్ద మార్కెట్ మరేచోటా లేదు. మనం ఐఫోన్ విడిభాగాలను దిగుమతిచేసుకుని అసెంబ్లింగ్ చేస్తున్నాం. ఇది అతికొద్ది మంది పారిశ్రామికవేత్తల కనుసన్నల్లో జరుగుతోంది. ఇకపై మనమే ఐఫోన్లను తయారుచేసే స్థాయికి ఎదుగుదాం. అప్పుడే ఈ పరిశ్రమ పురోగతి సాధిస్తుంది. ఇతర దేశాల వస్తువులకు భారత్ అనేది మార్కెట్‌గా ఉండకూడదు. స్థానికంగా ఉత్పత్తులను తయారుచేసి ఎగుమతి చేసే మార్కెట్‌గా భారత్ అవతరించాలి. ఇందుకోసం ప్రాథమికస్థాయిలోనే సంస్కరణలు రావాలి. లక్షల కొద్దీ తయారీదారులు తయారుకావాలి. ఇందుకు ఎంతో నిజాయతీతో కూడిన సంస్కరణలు, ఆర్థిక దన్ను అవసరం. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం(పీఎల్ఐ) ప్రయోజనాలనూ ప్రభుత్వం గుట్టుచప్పుడుకాకుండా నెమ్మదిగా ఉపసంహరించుకుంటోంది. ఇది కూడా ప్రభుత్వ వైఫల్యమే'అని రాహుల్ గాంధీ మండిపడ్డారు.

**విమర్శించిన బీజేపీ**

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ స్పందించింది. "దేశంలో భారీ సంస్కరణలు, దేశ పురోగతిని అందరూ కళ్లారా చూస్తున్నారు ఒక్క రాహుల్ తప్ప. దేశ ప్రగతిని తక్కువ అంచనా వేయంలో రాహుల్ బిజీగా మారారు. భారత స్వావలంభనకు ఆపరేషన్ సిందూర్ తాజా తార్కాణం. చైనా తయారీ డ్రోన్లను భారత తయారీ డ్రోన్లు నేలకూల్చాయి"అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ అన్నారు.







# తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఒకే కులం, ఒకే సంఘానికి నామినేషన్ ప్రక్రియ

### 22న నామినేషన్ ఉపసంహరణ
### 29న మున్నూరు కాపు ఒకే కులం, ఒకే సంఘం అధ్యక్షుల కార్యవర్గ సంఘానికి ఎన్నిక

హైదరాబాద్ బీ జూన్ 21(వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఒకే కులం, ఒకే సంఘం అధ్యక్షుల కార్యవర్గ ఎన్నిక సందర్భంగా సికింద్రాబాద్ ప్యారడైజ్ సర్కిల్ వద్ద మూర్కాపు సంఘం కార్యాలయంలో శుక్రవారం ఈ నామినేషన్ కు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్స్ గా గా రంగిశెట్టి మంగబాబు ( ఐఆర్ఎస్ రిటైర్డ్ చీఫ్ కమిషనర్), ఎర్రా నాగేంద్రబాబు( రిటైర్డ్ జాయింట్ కలెక్టర్), న్యాయ సలహాదారులుగా లవంగాల అనీల్, ఊస రఘుబాబు సమక్షంలో నామినేషన్ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నామినేషన్ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఉప్పు రవీందర్, వాసుదేవుల వెంకట నరసయ్య, వాసాల వెంకటేశ్వర్లు, జే ఎన్ వెంకట్, సర్దార్ పుట్టం పురుషోత్తం రావు సామల వేణు ఆరుగురు కోశాధికారికి కంచి సత్యనారాయణ ఒక్కరు మరియు ప్రధాన కార్యదర్శి పదవికి పెద్ద పెంటయ్య, మున్నూరు జైపాల్ రెడ్డి, వాసుదేవుల వెంకట నర్సయ్య ముగ్గురు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్స్ మాట్లాడుతూ జూన్ 20వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ స్వీకరణ 21. 0625ఉదయం 11 గంటలకు నామినేషన్ పరిశీలన 22.06.25 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు నామినేషన్ ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. మరియు ఈనెల 29.6.25 నాడు ఉదయం 10:30నుండి మూడు గంటల వరకు ఓటింగ్ జరుపబడుతుందని సాయంత్రం నాలుగు గంటల నుండి ఓట్ల లెక్కింపు తర్వాత విజేతలను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.







# ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దివంగత కాంగ్రెస్ నాయకుడు పాండు ముదిరాజ్ వర్ధంతి

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేద విద్యార్థులకు పాఠ్య, నోటు బుక్కుల పంపిణీ



కూకట్ పల్లి: జూన్ 21(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దివంగత కాంగ్రెస్ నాయకుడు పాండు ముదిరాజ్ పదవ వర్ధంతి సందర్భంగా శనివారం ఫతేనగర్ హాల్లో భగత్ సింగ్ పార్కులోని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫతేనగర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా విద్య అందిస్తుంటే.. ప్రైవేటు పాఠశాలలు రూ.వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ సామాన్యులను ఇబ్బందికి గురి చేస్తున్నా కొందరు తల్లిదండ్రులు పాఠశాలకు పిల్లలను తీసుకెళ్లేందుకు కొందరు బస్సులలోకి వచ్చి ప్రైవేటు పాఠశాలల పంపించాలని వచ్చిన చేస్తున్నారన్నారని మరికొందరు తెలిపారు. అనంతరం ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మయ్య, టీపీసీసీ సెక్రటరీ ప్రోటో కాల్ కమిటీ సభ్యుడు సూరజ్ కుమార్ తివారి, కె. రాజు, కె. రమేష్, నార్సింగ్ రావు, చిటకోరు కృష్ణ, మధు, ప్రకాష్ ముదిరాజ్, అస్లాం, శివ చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు.



### ప్రొఫెసర్ జయశంకర్ చూపిన మార్గం, ఉద్యమ పాఠాలు, చైతన్యం యావత్తు తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయం

### ::: టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి : జూన్ 21(వాయిస్ టుడే) : స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంత కర్త, స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ లోని ఆంజనేయ నగర్ చౌరస్తాలో బీసీ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ చీకట్లు కమ్మిన తెలంగాణాలో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రజ్వలింప చేసిన జ్వాల. ఆసమానతల సమాఖ్య రాష్టం నుంచి తెలంగాణకు న్యాయం కోసం కొట్లాడిన గొంతు. ఐదు దశాబ్దాలుగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మార్గ దర్శనం చేసిన ధ్రువతార. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి అని అన్నారు. తెలంగాణ కోసం రాజకీయ పక్రియ అనివార్యమని ప్రగాడంగా విశ్వసించారు. కానీ దాని ద్వారానే ప్రత్యేక తెలంగాణ సాధ్యం కాదని జీవితమంతా బోధించారు. తెలంగాణ భావజాలాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసారు. మా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలి. మా తెలంగాణ మాగ్గావాలి ' అంటూ పోరాటం, అవగాహనా, రాజకీయ పక్రియ .. ఈ మూడు ఏకకాలంలో జరగాలని, ఆ దిశగా నిత్యం తెలంగాణ ప్రజల్లో చైతన్య దివిటీని వెలిగించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తెలంగాణ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ తూము వినయ్ కుమార్, టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు సప్పిడి భాస్కర్, బిసి ఐక్యవేదిక నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సభలో పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులు

కూకట్ పల్లిబీ జూన్ 21(వాయిస్ టుడే) : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బాలాజీ నగర్ డివిజన్ ఆంజనేయులు నగర్ మూసాపేట్ డివిజన్ పరిధిలోని జయశంకర్ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమ నాయకులు శ్రమశక్తి అవార్డు గ్రహీత బాశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, మరియు టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఓబీసీ తెలంగాణ చైర్మన్ తుము వినయ్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు గున్నాల వినోద్ కుమార్, మరియు తెలంగాణ ఉద్యమ నాయకులు కర్క పెంటయ్య, తోట సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వడ్ల అశోక్, డోలక్ నర్సింగ్ రావు, ఐలయ్య, ఆంజనేయనగర్ ప్రెసిడెంట్ మున్నా, జిల్లా గోపాల్, జర్నలిస్టు బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ, సీనియర్ నాయకులు తూము వేణు, కార్మిక నాయకులు సప్పిడి భాస్కర్, ఎమ్మెస్ నారాయణ, రవి సింగ్, దేవేందర్ నారాయణ చారి తెలంగాణ బీసీ నగర వైస్ ప్రెసిడెంట్ చిలుక ప్రకాష్ ముదిరాజ్, మొక్కల రాజు, శివకుమార్, సోలమన్ రాజ్, ఆర్ లక్ష్మణ్, టీటీ రాధాకృష్ణ, సిహెచ్ దేవదానం, పండిత్రావ్ శివ చారి, శ్రీశైలం చారి, వెంకటేష్ చారి, శ్రీనివాస్ చారి, రాజేష్ చారి, మహిళా నాయకురాలు స్వరూప, తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమంలో నివాళులు అర్పించారు.



### ఘనంగా పగుడాల వెంకటేష్ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి: జూన్ 21(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం లోని సర్కిల్ 1 రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముసాపేట్ డివిజన్ వాస్తవ్యులు పగుడాల వెంకటేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్ల గోపాల్, బ్యాంకు మల్లేష్, కర్క పెంటయ్య, ఐలయ్య, ఎల్లేష్, అంజి గౌడ్, శ్రీశైలం, జానకి రావు, భాస్కర్ రావు, బందెప్ప, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### లాల్ దర్వాజాలో పాతనగర మున్నూరుకాపు సంఘం నూతన కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్ బీ జూన్ 21(వాయిస్ టుడే) : హైదరాబాద్ పాతబస్తి లాల్ దర్వాజాలో పాతనగర మున్నూరు కాపు సంఘం నూతన కార్యాలయములో అధ్యక్షులు పల్లె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి పాతనగర మున్నూరుకాపు సంఘం నూతన కార్యాలయాన్ని అధ్యక్షులు పల్లె శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాతనగర మున్నూరుకాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగల భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి సుంకరి వేణు, రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ ఉపాధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు తిరుపతి పరమేశ్వరి, పాతనగర మున్నూరుకాపు మహిళ సంఘం కన్వినర్, కాసుల కుసుమ, పాతనగర మున్నూరు కాపు సంఘం సలహాదారులు, తిరుపతి శివకుమార్, చుక్క అశోక్ కుమార్, ఆకుల శ్రీరాములు, దేవరశెట్టి ప్రభాకర్, ఉపాధ్యక్షులు తిరుపతి రాఘవేందర్, పొన్నా చలపతి, కేడల దినేష్, ముత్యాల సత్యనారాయణ, అల్లం భాను, బొడ్డు సాయిబాబ, మేగీ అనిల్, ఆకుల నర్సింగ్ రావు, కాటికే శ్రీధర్, పూస కృష్ణ, కోసిగె భరత్, ఆకుల ప్రభాకర్, ఎల్లా కిషన్ రావు, మారిశెట్టి సునీల్, తిరుపతి నాగేష్ పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు తదితరులు పాల్గొన్నారు.



### అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో మంత్రి పొన్నంతో పాల్గొన్న కార్పొరేటర్ సిఎన్‌రెడ్డి

హైదరాబాద్ 21 జూన్ (వాయిస్ టుడే) : అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కేబీఆర్ పార్కులో ఏర్పాటుచేసిన యోగ కేంద్రంలో పెద్ద ఎత్తున విద్యార్థులు యువకులు తో పాటు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ , రాజ్య సభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన మెట్టు సాయి కుమార్ యాదవ్ మరియు రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎ న్ రెడ్డి పాల్గొన్నారు. భారతీయ ప్రాచీన యోగాను ఇలా వందల సంఖ్యలో సాధకులు ఆసనాలు వేస్తుంటే ఆ ప్రాంతమంతా ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన వాతావరణం కనిపించింది.




### ఓయూలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

సికింద్రాబాద్, 21జూన్ (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతి ని ఉస్మానియా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద ప్రొఫెసర్ జయశంకర్ ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని జయశంకర్ సర్ తన విద్యార్థి జీవితం నుంచే చూశారని, పలు వేదికలపై తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గొంతెత్తి నినదించారని గుర్తు చేశారు. రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడని, విద్యావేత్తగా ఆయన ప్రజల్లో తెలంగాణ కాంక్షను మేలు కొలిపి వారికి అండగా నిలిచారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ సిద్ధాంత కర్తగా తెలంగాణ ప్రజల గుండెల్లో వేసిన ముద్ర చెరగనిదని, ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సూచనలు సలహాలు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకాలని అన్నారు. ఆయన మన మధ్య లేకున్నా ఆయనను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ కిరణ్, కార్యదర్శి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలి

**ఎమ్మెల్యే ముఠా గోపాల్...**

**సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

సికింద్రాబాద్, జూన్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ సూచించారు. శనివారం తన నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ లోని నేతాజీ నగర్, ఎస్ ఆర్ టి లో 18 లక్షల వ్యయంతో సి సి రోడ్డు పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, యువ నాయకుడు జయసింహ ల తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, కార్యదర్శి శ్రీకాంత్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ముఠా నరేష్, ఆకుల శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, మీడియా ఇంచార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



**మంత్రిగా శనివారం సెక్రటేరియట్లో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెనడి కృపా రావు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.**




## అంబేద్కర్ కళాశాలలో యోగ సెలబ్రేషన్స్

సికింద్రాబాద్, జూన్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇంటర్నేషనల్ యోగ డే ను పురస్కరించుకొని శనివారం బాగ్ లింగంపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాల ఆవరణలో యోగ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ ట్రేట్మనర్ సూచించిన విధంగా అధ్యాపకులు విద్యార్థులు యోగ ఆసనాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం అందరికీ ఆరోగ్య మానసిక ప్రశాంతత కలిగిస్తుందని మేనేజ్మెంట్ పేర్కొంది. పకృతి వివిధ జీవరాశుల నుంచి ఒక్కొక్క ఆసనం పుట్టిందని తెలిపారు.



## ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయండి

### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం

సికింద్రాబాద్, జూన్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలంగా తీసుకెళ్లిన విద్యార్థులు, ఉద్యమకారులు, కళాకారులు, అమరవీరుల కుటుంబాలను ఆదుకొని న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మహేష్ కుమార్ గౌడ్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ ప్రఫూల్ రాంరెడ్డి నేతృతంలో ఉద్యమకారులు మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన కార్యాలయంలో కలిసి ఉద్యమకారుల స్థితిగతులను వివరించి న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యమ రూపంతో ఎదిగిన బిఆర్ఎస్ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఒక్కడితోనే వచ్చినట్టు కుటుంబానికే క్రెడిట్ పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల పై ఉన్న కేసులను ఎత్తివేసి 250 గజాల ఇంటి స్థలం, 30 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ వేసి హెల్త్ కార్డు, ఫ్రీ బస్సు పాస్, 100 ఎకరాల్లో స్మృతి వనం, సబ్సిడీతో కూడుకున్న రుణాలు, అన్ని రంగాల్లో 3% రిజర్వేషన్లు ఇచ్చి న్యాయం జరిగేటట్టు చూడాలని మహేష్ కుమార్ గౌడ్ ను కోరామని తెలిపారు. వారు కూడా సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. కలిసిన వారిలో తులిజా రెడ్డి, ఏవి రావు, శేఖర్, ప్రవీణ్, ప్రసాద్, అంజలి, లావణ్య, సుచరత, కమలమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

# మోతీ నగర్ కమ్యూనిటీ హాల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ యోగాసనాలు గంజాయి మాదకద్రవ్యాలు వాడటం చట్టరీత్యా నేరం

## యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు: ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి



కూకట్ పల్లిబీ జూన్ 21(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ప్రముఖ, ఆధ్యాత్మికవేత రాధా మనోహర్ దాస్ మరియు స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు యువత విద్యార్థులలో ఉందని కాబట్టి దైనందిన జీవితంలో ప్రతిరోజు 40 నిమిషాల పాటు యోగాసనాలు ప్రాణాయామ చేయడం మూలంగా శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందరన్నారు, ఈ దేశంలో ఉన్న ప్రతి వ్యక్తి లోపల ఆధ్యాత్మికత చింతన ఎంతో అవసరమని విద్యార్థులు వారంలో కనీసం ఒక్కరోజైనా దేవాలయాలకు వెళ్లాలని సూచించారు, ప్రపంచమంతా నిద్రపోయే విషయం కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ ఆహ్లాదకరమైన సౌకర్యాలు ఉన్నప్పటికీ మనశ్శాంతి కరువై నేడు మన భారతదేశానికి విచ్చేసి యోగ గురువుల వద్ద సంవత్సరం రెండు సంవత్సరాల పాటు యోగా సాధనలు నేర్చుకుంటున్నారని సూచించారు, ఆత్మకి పరమాత్మకు అనుసంధానమే ఈ యోగాని, ఆనంద యోగాలు కావాలంటే యోగా ప్రాణమాయాలు చేయాలన్నారు, వేల సంవత్సరాల నుండి మన ఋషులు మునులు నేర్పిన గొప్ప వరం అందించిన గొప్ప వరం యోగ, నేడు ప్రపంచమంతా యోగ వైపు చూస్తుంటే మన దిశగా అడుగులు వేయకపోవడం కొంతమేర బాధ కలిగిస్తున్నదని, ప్రియతమ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాల నుండి చేపట్టిన యోగా దినోత్సవాన్ని ఇంకా ప్రజలందరికీ లోపలికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ మాట్లాడుతూ ఈ దేశంలో ఉండాలంటే ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉండాలని అసమానతలు తొలిగి మనమంతా ఒక్కటే అనే భావన ప్రపంచమంతా వసుదైవక కుటుంబం అనే భావన ఏర్పడడానికి మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఏర్పాటు చేశారన్నారు, విద్యార్థులకు నేటి విద్య ఉరుకుల పరుగుల జీవితముగా మారిందని విద్యార్థుల లోపల మానసిక ఉల్లాసం తగ్గిందని కాబట్టి శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత కేవలం యోగ మరియు క్రీడలతోనే సాధ్యమైతాయని అన్నారు, ప్రతి పాఠశాలలో యోగా క్లాస్ ఒకటి ఏర్పాటు చేయాలని, కల్చరల్ ఆక్టివిటీస్ కోసం కొంత సమయం కేటాయించాలని ఈ దిశగా ప్రైవేటు స్కూల్ యజమాన్యాలు ఆలోచించడం ఎంతో మంచిదన్నారు, ఈ యోగా కార్యక్రమానికి స్థలం కేటాయించిన మోతీ నగర్ కమ్యూనిటీ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రానున్న భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని మేము అడగగానే మా మాటను గౌరవించి యోగా కార్యక్రమానికి విద్యార్థులను పంపించిన నలంద హెూలీ క్రాస్ పాఠశాల యాజమాన్యాలకు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి, రాష్ట్ర లీగల్ సేల్ సభ్యులు సద్గుణ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, నాగరాజు, రమేష్ నాయుర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి, డివిజన్ సీనియర్ నాయకులు శోభ రాజన్, భాస్కర్, శ్రీలత, వెంకట్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ చారి, ఓబీసీ మోర్చ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు లింగా, ఎస్సీ మోర్చా డివిజన్ అధ్యక్షులు పావని, డివిజన్ ఉపాధ్యక్షులు హేమలత, సీనియర్ నాయకులు ఉమా తదితరులు పాల్గొన్నారు

# ఓయూ లో ఎస్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, జూన్ 21 (వాయిస్ స్టూడియో ప్రతినిధి): అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీలోనీ సింథటిక్ ట్రాక్ వద్ద ఎస్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో 11వ యోగా దినోత్సవ వేడుకలు జరిపారు. యునెస్కో బలపరిచిన యోగ ఫర్ వన్ హెల్త్ అండ్ వన్ ఎర్త్ నినాదాన్ని ముందుకి కొనసాగిస్తూ ఏర్పాటు చేసిన యోగా దినోత్సవం వేడుకలకు విశిష్ట అతిథి గా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్ హాజరై మాట్లాడారు. యోగ అనేది మానవుని యొక్క సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలకమైన పాత్ర పోషిస్తుందని, పాఠశాల స్థాయిలో యోగా కి వారంలో కనీసం రెండు క్లాసులు ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం మాట్లాడుతూ హయ్యర్ ఎడ్యుకేషన్ భవిష్యత్తు రోజుల్లో యోగా కి, వ్యాయామ విద్య కి ప్రాధాన్యత ఇచ్చే విధంగా పాఠ్య ప్రణాళికలో స్థానం కల్పిస్తామని తెలియజేశారు. కుంభం రామిరెడ్డి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ దేశాలకి యోగా ని పరిచయం చేయడం దేశాని కి గౌరవాన్ని తెచ్చి పెట్టిందని, ప్రస్తుతం 182 దేశాలు యోగాన్ని అనుసరిస్తున్నాయని చెప్పారు. యోగ ని పరిచయం చేసిన పతంజలి మహర్షిని స్పందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ పోలీస్ విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, బోడుప్పల్ కార్పొరేటర్ సుమన్ నాయక్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు బీజేవైఎం రాష్ట్ర జనరల్ సెక్రటరీ సురేష్ గౌడ్, పి డి ఎస్ యు జార్జిరెడ్డి అధ్యక్షులు ఎస్ ఎన్ ఆర్, గిరిజన శక్తి సంఘం అధ్యక్షులు శరత్ నాయక్, ఎస్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు చాగంటి రాజేష్, నాగరాజు గౌడ్, వినోద్, జక్కుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





# గిరిజనులకు ఉన్నతవిద్యను అందించేందుకు చర్యలు చేపట్టాలి

## అఖిలభారత గిరిజనుల ఉద్యోగుల సంఘం ఉన్నత విద్యా మండలి చైర్మన్‌కు వినతి



సికింద్రాబాద్, జూన్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థికంగా అత్యంత వెనుకబడిన గిరిజనులకు ఉన్నత విద్యను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు పివి రమణ అన్నారు. శనివారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళిని ఆయన కార్యాలయంలో కలిసి గిరిజనులు ఎదుర్కొంటున్న విద్యా సమస్యలపై చర్చించి వినతి పత్రం అందజేశారు. అనంతరం పివి రమణ మాట్లాడుతూ విద్యకు దూరంగా ఉన్న గిరిజనులపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలిపారు. గిరిజనులకు విద్య, ఉన్నత విద్యలో ఎలా ముందుకు వెళ్లాలి,ఎలా అభివృద్ధి చేయాలి అనే విషయాలపై ఆలోచించి ప్రయోగాత్మకంగా ముందుకు వెళ్తున్నామని, వారి అభివృద్ధికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో గిరిజనులు 100 కు 100% అభివృద్ధి జరిగేట్టు చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నాగార్జున, ఎం లక్ష్మణ్ బాబు, పద్మజ, అనంతప్ప తదితరులు పాల్గొన్నారు.



## మహంకాళి పీఎస్ డిఐ వైకే ప్రసాద్, ఇద్దరు కానిస్టేబుళ్ల పై వేటు

### హవాలా మని పేరుతో బెదిరించి డబ్బులు తీసుకున్న వైనం

సికింద్రాబాద్, జూన్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): హవాలా మని పేరుతో ఓ బంగారం వ్యాపారిని బెదిరించి, రూ.6 లక్షల రూపాయలు దండుకున్న డిటెక్టివ్ ఇన్స్పెక్టర్తోపాటు ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెండ్ ఆయన సంఘటన సిటీపోలీసు కమిషనరేట్ పరిధిలోని మహంకాళి పోలీసు స్టేషన్లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మహంకాళి పోలీసు స్టేషన్ పరిధిలోని జనరల్ బజార్ కు చెందిన వజ్రాల వ్యాపారి గతనెల 31న సుమారు లక్షల రూపాయలు బ్యాగు లో పెట్టుకుని వెళుతుండగా, ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు శ్యామ్, మహేష్ పట్టుకున్నారు. ఇదే విషయాన్ని డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ కేసరి ప్రసాద్కు చెప్పారు. అది హవాలా డబ్బు అని, కేసు పెడతామని బెదిరించి కేసు లేకుండా చేసేందుకు 6లక్షలు ఇవ్వా లని డిమాండ్ చేసి డబ్బులు బ్యాంకు అకౌంట్ లో వేయించుకున్నట్లు బాధి తుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేశాడు. దీనిపై విచారణ చేపట్టిన నగర సీపీ విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో డీఐ ప్రసాద్తో పాటు కానిస్టేబుళ్లు శ్యామ్, మహేష్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## యోగా శరీరానికి, మనసుకు, ఆరోగ్యాన్ని అందించే విధానం: డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి

సికింద్రాబాద్, జూన్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉద్యోగులు ప్రతి ఒక్కరు ప్రతి రోజు ఒక అరగంట పాటు యోగా కు సమయం కేటాయించాలని, యోగ ద్వారా ఆరోగ్యం, మానసిక ప్రశాంతత పొందవచ్చని తద్వారా విధి నిర్వహణలో మానసిక ఒత్తిడి లేకుండా ఆరోగ్యకరమైన వాతావరణంలో విధులు నిర్వహించవచ్చని డిఎం హెచ్ఓ డాక్టర్ వెంకటి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటి మాట్లాడుతూ యోగ వల్ల శ్వాసక్రియ మెరుగవు తుందని, ఇమ్యూన్ సిస్టం బలోపేతం అవుతుందని రక్తపోటు, షుగర్ నియంత్రణలో ఉంటుందని చెప్పారు. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు యోగాను తగిన మార్గంలో నేర్చుకొని పాటించవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ . శ్రీధర్ , డాక్టర్ సాయిబాబా , డాక్టర్ శ్రీ కల, ప్రోగ్రాం ఆఫీసర్, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, డాక్టర్ సుకన్య సిబ్బంది పాల్గొన్నారు.

# మియాపూర్ డివిజన్ మయూరి నగర్ పార్క్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**మనసు, శరీరం, ఆత్మకు సామరస్యం యోగ**

**::: మాజీ పార్లమెంటు సభ్యులు గరికపాటి మోహన్ రావు..**

**ప్రపంచ ఐక్యతకు ప్రతీక యోగబి కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అందరిని ఏకం చేసేది యోగ: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇన్చార్జి రవికుమార్ యాదవ్..**



శేరిలింగంపల్లి,జూన్ 21 (వాయిస్ టుడే): మియాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పట్టాభిరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు గరికపాటి మోహన్ రావు,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులతో కలిసి యోగ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. యోగా అనేది కేవలం వ్యాయామం కాదు,ఇది శరీరం, మనస్సు, ఆత్మలను ఏకం చేసే ఒక ప్రాచీన పద్ధతి,యోగా యొక్క అనేక ప్రయోజనాలను స్మరించుకోవడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఉద్దేశించిన మంచి రోజు యోగా రోజని గరికపాటి తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది – శరీరాన్ని బలోపేతం చేస్తుంది, సౌలభ్యాన్ని పెంచుతుంది, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. మానసిక ఆరోగ్యానికి కూడా ఇది చాలా అవసరం. ఒత్తిడిని తగ్గిస్తుంది, ఏకాగ్రతను పెంచుతుంది, మానసిక ప్రశాంతతను అందిస్తుంది. ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి యోగా ఒక శక్తివంతమైన సాధనమని తెలియజేస్తూ ,యోగాను కేవలం ఒక రోజుకు పరిమితం చేయకుండా, మన దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మయూరి నగర్ కాలనీవాసులు, రాఘవేంద్రరావు ,బుచ్చిరెడ్డి ,పట్టాభిరామ్, ప్రభాకర్, ఆకుల లక్ష్మణ్ , జితేందర్ ,గణేష్ ముదిరాజ్, మహేష్ యాదవ్, రాము, శ్రీనివాస్, కృష్ణ, కిషోర్, మొదలగు వారు పాల్గొన్నారు

# రిమ్ జిమ్ పేరుతో చిన్నారుల పాఠశాల ప్రారంభించిన చైర్మన్ సౌజన్య



కంటోన్మెంట్ :జూన్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి) : చిన్నారులకు చదువు నేర్పించడంతో పాటు ఆహ్లాదభరితమైన వాతావరణంలో ఆటలు ఆడిస్తూ, వారిలో నూతన ఉత్తేజాన్ని తీసుకురావడానికి, రిమ్ జిమ్ పేరుతో చిన్నారుల పాఠశాలను ప్రారంభించినట్లు, పాఠశాల చైర్ పర్సన్ సౌజన్య తెలిపారు. అల్వాల్ హిల్స్ లో నూతనంగా ఏర్పాటుచేసిన పాఠశాలలో చిన్నారుల తల్లిదండ్రులకు పాఠశాల నేర్పించే అంశాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. గతంలో పాఠశాల తరగతులు పూర్తయిన అనంతరం గేమ్ జోన్ నిర్వహించే క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వచ్చిన ప్రోత్సాహంతో పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు. తాము అనుకున్న స్థాయిలో అడ్మిషన్లు రావడం, చిన్నారుల తల్లిదండ్రులు పిల్లలను ఇక్కడ చేర్పించేందుకు ఆసక్తి కనబరచడం సంతోషాన్ని కలిగించిందని అన్నారు. తల్లిదండ్రుల నుండి ఇదే విధంగా ప్రోత్సాహం లభిస్తే ముందు తమ సంస్థలను విస్తరించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. ఇటీవల కాలంలో చిన్నారులు మొబైల్ ఫోన్, ట్యాబులతో గడుపుతున్న నేపథ్యంలో ఇలాంటి పాఠశాలల్లో చేర్పిస్తే వారికి విజ్ఞానంతో పాటు వినోదాన్ని కూడా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అన్ని రకాల ఆటలు, చిన్నారులకు సంగీత,సాంస్కృతిక, వినోదాత్మక కార్యక్రమాలలో ప్రత్యేక శిక్షణ అందించడంతోపాటు ఆట పాటలతో చిన్నారులను చైతన్యవంతం చేస్తామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ... తమ పిల్లలను చదువుతోపాటు వివిధ స్కిల్స్ నేర్పిస్తున్నారని, ప్రతి ఒక్క పేరెంటు ఈ స్కూలు చూస్తే వాళ్ళ చిన్న పిల్లలను ఇదే పాఠశాలలో చేర్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శారద, శ్రీనివాస్, అక్షిత, భావన, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిన్నారంలో బీఆర్ఎస్ పార్టీ మహాధర్నా, రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

**హరీష్‌రావుతో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్**




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గంలోని జిన్నారం గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతు భరోసా నిధుల విడుదల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన రైతులకు నిధులు అందించాల్సిన సందర్భంలో, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల నిధులు అందకపోవడం దురదృష్టకరం” అని అన్నారు. నిధుల జాప్యం వల్ల పేద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. జిన్నారం, అమీన్పూర్, పటాన్‌చెరు, రామచంద్రా పురం మండలాలకు ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాలేదని ఆయన ఆరోపించారు. “బీఆర్ఎస్ హయాంలో నిధులు సమయానికి రైతుల ఖాతాల్లో జమ అయ్యేవి. కానీ ఇప్పుడేమో రైతులు అగౌరవానికి గురవుతున్నారు అన్నారు.ముఖ్యమంత్రి పదవిలో ఉండే వ్యక్తికి రైతుల బాధలు తెలియకపోవడం బాధాకరమని హరీష్ రావు మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా నిధులు ఇస్తామంటూ చెప్పి, పటాన్‌చెరు రైతులను పక్కన పెట్టడం అన్యాయం. రెండు లక్షల మంది రైతులు న్యాయం పొందకపోతే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి అని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, పింఛన్ల కోతపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. మార్పు తెస్తానన్న ముఖ్యమంత్రి ప్రతి పథకాన్ని ఎగవేసి ఏ మార్పు తెచ్చారో చెప్పాలి” అని ప్రశ్నించారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు బీఆర్ఎస్ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. రైతు భరోసా నిధులు వెంటనే ఇవ్వకపోతే, బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుంది. రైతు బంధు అందని రైతులు రింగ్ రోడ్ ఎక్కి ఉద్యమిస్తే, సీఎం గుండెలు దడలాలి అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే మనిక్ రావు, పటాన్‌చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్, కొలన్ బాల్ రెడ్డి, సోమిరెడ్డి, వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, నాయికోటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# జీఎస్టీ , ఇంకమ్ టాక్స్ సెమినార్

నాంపల్లి : జూన్ 21 ( వాయిస్ టుడే ) : తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక రోజు టాక్స్ సెమినార్ ను నిర్వహించారు. హైదరాబాద్ నాంపల్లి రెడ్ హిల్స్ ఫ్యాప్సి భవన్ లో జీఎస్టీ , ఇంకమ్ టాక్స్ లపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సదస్సులో కమర్షియల్ టాక్స్ కమీషనర్ హరిత ఐఏఎస్ , ఎన్ఫోర్స్మెంట్స్ జాయింట్ కమీషనర్ అరవింద రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ మెంబర్స్ డైరెక్టరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ రాష్ట్ర పన్నుల ఆదాయం ఎలా పెంచాలో అసోసియేషన్ సభ్యులకు పలు సూచనలు చేశారు. పలు అంశాల్లో సమగ్ర విశ్లేషణ , సమస్యల పరిష్కారం , సందేహాల నివృద్ధి పై అవగాహన కల్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కే. నర్సింగ రావు మాట్లాడుతూ మెంబర్స్ సందేహాలని సంఘ సబ్యులకు నాలెడ్జ్ పెంపొందించేందుకు ఇలాంటి సెమినార్ లు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. ఈ సెమినార్ లో అసోసియేషన్ ఛీఫ్ అడ్వైజర్ పీవీ సుబ్బారావు , స్పీకర్లు చార్టర్డ్ అకౌంట్స్ ఆశిష్ , గణేష్ , శిరీష్ , ఉపాధ్యక్షులు కేవి రమణ మూర్తి , బీ. దుర్గాప్రసాద్, కార్యదర్శి పీ. గోపాల్ , కోశాధికారి హుస్సేన్ వలి లతో పాటు జిసి మెంబర్స్ అసోసియేషన్ సభ్యులు 2 వందలకు పైగా లైఫ్ మెంబర్స్ పాల్గొని విజయవంతం చేసారు.




# హఠయోగ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మల్లారెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్.**

మేడ్చల్ ప్రతినిధి ( వాయిస్ టుడే ) జూన్ 21:ు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని సాయి భవాని ఫంక్షన్ హాల్లో యోగ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో యోగ వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి మేడ్చల్ కాన్స్టెన్సీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, “నాకు ఇప్పుడు 72 ఏళ్ల వయసు ఉందని. నా ఆరోగ్య రహస్యం ప్రతి రోజూ యోగా చేయడమే,” అని తెలిపారు. యోగా వల్ల శరీరం, మనసు కూడా ఆరోగ్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం హఠ యోగ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శంకరాచారి మాట్లాడుతూ, యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, శ్వాసపై నియంత్రణ కలిగించే గొప్ప శాస్త్రమని వివరించారు. యోగాను ప్రతిరోజూ ఆచరించడం వల్ల ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరిగి, ఒత్తిడి ఆందోళన తగ్గుతుందని అన్నారు. రక్తపోటు మధుమేహం లాంటి దీర్ఘ కాలిక వ్యాధులను నయం చేయడంలో యోగ బ్రహ్మాస్త్రం లా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం సహకరించాలని కోరారు. దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, జవహర్ నగర్ మాజీ మేయర్ లు దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, మేకల కావ్య, బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు వచన్ కుమార్, గోగుల సరిత, టీ పీ సీ సీ కార్యదర్శి గోగూరి దేవేందర్ రెడ్డి, జవహర్ నగర్ సీఐ సైదయ్య, అడ్మిన్ ఎస్ ఐ ఇద్రిస్ అలీ, మహిళా ఎస్ ఐ బీ మమత, జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, రాష్ట్ర బీసీ సంఘాల జే ఏ సీ చైర్మెన్ కుందారం గణేష్ చారి, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వివిధ పార్టీల అధ్యక్షులు, ప్రజా సంఘాల నాయకులు పెద్దయెత్తున ప్రజలు పాల్గొన్నారు.

# డీసెంట్ కాన్సెప్ట్ స్కూల్లో యోగా కార్యక్రమం



జూబ్లీహిల్స్ 21 జూన్( వాయిస్ టుడే) : బోరబండ సైడ్ 3 లో ఉన్న డీసెంట్ కాన్సెప్ట్ హైస్కూల్లోని యోగ డే సంబరాలు విద్యార్థులు చాలా ఘనంగా నిర్వహించారు..: ఉపాధ్యాయులు మాట్లాడుతూలి యోగాతో శరీరం, మనసు, ఆత్మ ఆరోగ్యంగా ఉంటాయి. ప్రతిరోజు “యోగా చేయండి, ఒత్తిడిని తగ్గించండి, ఆనందంగా,ఆరోగ్యంగా జీవించండి!”

# పటాన్‌చెరు రైతులకు రైతు భరోసా జమ కాకపోవడంపై మంత్రులతో కాట శ్రీనివాస్ గౌడ్ భేటీ

**రాష్ట్ర మంత్రులను తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహలకు వినతిపత్రం అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్.**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గంలో సుమారు 22,000 మంది అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు ఇప్పటికీ జమ కాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, ఈ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయాన్ని నమ్ముకుని తమ జీవితం కొనసాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో రైతు భరోసా నిధులు అందకపోవడం చాలా బాధాకరం. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22,000 మంది రైతులు 43,000 ఎకరాలకు పైగా భూమిలో సాగు చేస్తున్నారు. వీరికి నిధులు అందకపోవడం వలన విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి” అని వివరించారు. మంత్రులు ఈ విషయాన్ని గమనించి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి, అర్హులైన రైతులకు నిధులు వెంటనే జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్య పడకండి. నిధులు అందేవరకు, అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా వచ్చేలా కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో రైతుల పక్షాన నిలుస్తుంది. హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి

**ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివి: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..**

శేరిలింగంపల్లి,జూన్ 21(వాయిస్ టుడే): ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. మహనీయుని వర్ధంతి ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని జయశంకర్ సర్కిల్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రొఫెసర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో ప్రజల వెన్నంటి ఉండి రాష్ట్రసాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు. తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు. ఒక భారతీయ విద్యావేత్త మరియు సామాజిక కార్యకర్త అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షుడు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, యాదాగౌడ్, గోవింద్ చారీ, కే రాంచందర్, భేరి రాంచందర్ యాదవ్, సంగారెడ్డి, సాయన్న, నిరంజన్, పద్మారావు, గోపాల్ యాదవ్, బస్వయ్య, రాజ్ కుమార్, శ్రీనివాస్, యాదగిరి, సుధాకర్, సత్యనారాయణ, నరసింహ, సుధాకర్ రెడ్డి, రవీందర్, మహేష్ చారీ, మల్లేష్ యాదవ్, నయీమ్, కృష్ణ, నటరాజ్, తుకారామ్, అనిల్, పంచాంక్షరీ యాదవ్, మహిళా నాయకురాళ్లు సౌజన్య, భాగ్యలక్ష్మి, కుమారి, లక్ష్మి, జయ, సుధారాణి, గౌసియా, కళ్యాణి, ముంతాజ్ బేగం, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# పిజెఆర్ స్టేడియంలో ఘనంగా యోగా దినోత్సవం

శేరిలింగంపల్లి,జూన్ 21(వాయిస్ టుడే): చందానగర్ లోని పి జె ఆర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో యోగ అభ్యాసకులు పాల్గొని యోగ ప్రోటోకాల్ ను పాటించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు పుట్ట వినయ కుమార్ గౌడ్, తరిగొప్పుల స్వేత, జగన్నాథం, బోనకుర్తి విఠల్ లను అభ్యాసకులు ఘనంగా సన్మనించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగ అంటే వ్యాయామ ప్రక్రియ మాత్రమే కాదని అదొక జీవన విదానమని అన్నారు. ప్రాపంచిక ఆందోళనలను తగ్గించి మనిషికి ప్రశాంతతను ప్రసాదించే దివ్య ఔషదం యోగ అని అన్నారు. మనిషి ఆయుష్షును పెంచే సాధన ఏదైన ఉందంటే అది యోగా మాత్రమేనని అన్నారు. అనారోగ్యాల బారిన పడకుండా ముందే అప్రమత్తం అవ్వాలని, అందుకు నిత్యం యోగానే శరణ్యమని అన్నారు. ఈ నేపథ్యంలో పలువురు చిన్నారులు యోగా విన్యాసలతో ఆకట్టుకున్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
ఆదివారం,
జూన్ 22, 2025



## ఘనంగా నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

కుత్బుల్లాపూర్ జూన్ 21(వాయిస్ టుడే): ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొని యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉదయం శాంతమైన వాతావరణంలో ప్రారంభమైంది. యోగా గురువుల నేతృత్వంలో విద్యార్థులు మరియు సిబ్బంది తాడాసన, వృక్షాసన, భుజంగాసన, ప్రాణాయామ వంటి యోగా ఆసనాలు అభ్యసించారు.ప్రిన్సిపాల్ ఈ సందర్భంలో మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరు రోజువారీ జీవితం లో భాగం చేసుకోవాలి. ఇది మన శరీరానికి ఆరోగ్యం, మనసుకు శాంతిని ఇస్తుంది. విద్యార్థులలో క్రమశిక్షణ, ఏకాగ్రత పెంపొందించేందుకు యోగా ఎంతో ఉపయోగకరం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం యోగా ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేసింది. చివర్లో అందరూ యోగా ను జీవితంలో భాగంగా మార్చుకుంటామని ప్రమాణం చేశారు.




## ధనం, ఐశ్వర్య, ఆనందంల కంటే ముఖ్యమైనది ఆరోగ్యం....యోగ ప్రక్రియ ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు

### ::: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జూన్ 21(వాయిస్ టుడే) : 132 – జీడిమెట్ల డివిజన్ సుచిత్ర లోని డెకథ్లాన్ వద్ద బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నదీమ్ రాయ్ ఆహ్వానం మేరకు "స్టాలియన్ ట్రీమ్ ఫిట్నెస్ & డెకథ్లాన్, నవయుగ్ డిజిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రపంచానికి మంచి ఆరోగ్య, అలవాట్లను అందించింది భారత దేశమేనని, యోగ అభ్యాసన ద్వారా ఫిజికల్లీ, మెంటల్లి, ఎమోషనల్లీ, సైకలాజికల్లీ ఫిట్ గా ఉంటామని తద్వారా చేసే ప్రతీ పనిలో విజయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ నరసింహ, స్టాలియన్ ఫిట్నెస్ నిర్వాహకులు సురేష్, అభిషేక్, నవయుగ్ డిజిటల్ నిర్వాహకులు హర్ష అండ్ బిజిత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నదీమ్ రాయ్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే గణేష్, బాల మల్లేష్, ఆటో బలరాం, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్బంగా

కుత్బుల్లాపూర్ జూన్ 21(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్ర చౌరస్తా వెస్ట్ సైడ్ వద్ద అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని రవీందర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ దినోత్సవ కార్యక్రమం లో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ తో కలిసి పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శ్రీ జగన్నాథ్ రథయాత్రకు ఆహ్వానించిన ఇస్కాన్ దేవస్థాన సభ్యులు

కుత్బుల్లాపూర్ జూన్ 21 (వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇస్కాన్ దేవస్థాన సభ్యులు ఆహ్వానన్నీ అందజేశారు.. కావున ఈ నెల 27న నిర్వహించే శ్రీ జగన్నాథ్ రథయాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి ఆహ్వానాన్ని స్వీకరించారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ దేవస్థాన సభ్యులు,నిర్వహకులు విద్యాకల్పన, నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తా వేదిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల

కుత్బుల్లాపూర్ జూన్ 21(వాయిస్ టుడే) : మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయం ఆరోగ్య భారత నిర్మాణం ప్రతి వ్యక్తి తన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని ఉరుకులు పరుగుల జీవితంలో వత్తిడికి గుర్రై గుండెపోటు,పక్షవాతం ఇతర అనారోగ్యం సమస్యలతో అర్ధాంతరంగ ప్రాణాలు కోల్పోతున్నారు ప్రస్తుతం వాతావరణంలో మార్పులు బయట దొరికే కలుషిత ఆహారానికి దూరంగా ఉంటూ ఎన్ని పనులు ఉన్నా కచ్చితంగా కనీసం ప్రతి రోజు ఒక గంట యోగా వ్యాయమానికి సమయం ఇవ్వాలి అప్పుడే కుటుంబంలో అందరు ఆరోగ్యం గా ఉంటారు తద్వారా దేశం సంపూర్ణ ఆరోగ్య దేశంగా బాసిల్లుతుందన్నారు యోగ మనకు మనం ఎవ్వరం ఒకరం చేసుకోలేము కావున గురువు సమక్షంలో చేస్తేనే ఉత్తమ ఫలితం వస్తుంది ప్రతి రోజు దుండిగల్ మున్సిపల్ పరిధిలో బౌరంపేట్, డి పోచంపల్లి, దుండిగల్ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ సంస్థ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ఉచిత యోగ శిక్షణ నిర్వహించడం జరుగుతుంది మరియు ఆయుష్ మంత్రిత్వ శాఖ ద్వారా ప్రభుత్వం నియమించిన బౌరంపేట్, దుండిగల్లో యోగ టీచర్లు కూడా అందుబాటులో ఉన్నారు బయట కుదరని వారికీ వీరు కాకుండా ప్రైవేట్ యోగ టీచర్ లు కూడా ఎంతో మంది అందుబాటులో ఉన్నారు కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనగలరు మీరు మీ కుటుంబం స్వీయ రక్షణ పొందగలరు ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో పతంజలి యోగ శిక్షక్ బత్తిని కిషన్ గౌడ్ ప్రోటోకాల్ ఆసనాలు వాటి విశిష్టత గురించి తెలియజేశారు



బీజేపీ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విగ్నేష్వర్ ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యామ్ రావ్ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, రామచంద్రరెడ్డి, గోనె మల్లారెడ్డి ప్రభాకర్ రెడ్డి, దమ్మ సీతారాం రెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి నర్సింహా చారి,మధు గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు

## యోగాతో అన్ని సమస్యలు పరిష్కారం..

హుజూర్ నగర్ జూన్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి) : ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని హుజూర్ నగర్ సబ్ జైల్లో శనివారం యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యవేక్షణ అధికారి మంగ్తానాయక్ మాట్లాడుతూ యోగా వలన అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. యోగాను నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దివ్య రెడ్డి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. జైల్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా సూచనల మేరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్లో ఉన్న



ఖైదీలు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జైలు శాఖ సిబ్బంది మంత్రిపెగడ సీతారామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా స్కూల్ సిబ్బంది పాలుగోన్నారు

కూడిగూడ లోని ఇంగ్లీషు యునియన్ హైస్కూల్ యజమ్యం అద్భుత్యంలో తమ స్కూళ్లలో యోగ అసానాలను వెయించారు. విద్పల్లి వన నుండి యో యోగాసానాలను ప్రతి రోజు చేయడం శరీరా అక్కృతియో కాకుండ అరోగ్యకరమైన, ఊళస బరితమైన మనసికంగా, శారీరకంగా బాసంటేనె మన అరోగ్యం బాగుంయింది. సర్వరోగ నివారిగా యోగా, ఖర్చుతో పనిలేదిని. నిత్యజీవితంలో ఆచరించాల్సినది.మోగ ఒక థెరపి, మేడిసిన్. అన్ని సమస్యలక రెమిడి మోగా, ప్రపంచానికి భారత దేశం అందించిన బహమతి. యోగా అని తెలిపారు ఈ సందర్భంగా పులిగారి గోవర్ధన్ చైర్మన్. ప్రిన్సిపాల్ స్వర్ణలత స్కూల్ సిబ్బంది పాలుగోన్నారు

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం

హుజూర్ నగర్ జూన్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి) : శనివారం రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండా హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ అధ్యక్షులు కొండా హరీష్ గౌడ్ మాట్లాడుతూ యోగా అనేది సుమారుగా 5000 సంవత్సరాల క్రితం భారతదేశంలో మహర్షి పతంజలి గురువు ద్వారా పరిచయమైందని తెలిపారు. ప్రపంచ దేశాలకు యోగ ను అందించిన ఘనత భారతదేశానిది మాత్రమే అని తెలిపారు. 'వన్ ఎర్త్-వన్ హెల్త్' అనే నినాదంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత యోగ ను ప్రపంచ దేశాలకు పరిచయం చేసి 2015 జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం గా ప్రకటించేందుకు చాలా కృషి చేశారని తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ కూడా ఈరోజు యోగ ను అనుసరిస్తున్నాయని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా యోగ ను వారి జీవనశైలిలో ఒక భాగంగా మార్చుకోవాలని అదేవిధంగా యోగ చేయడం వలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ డే పట్టణ కన్వీనర్ పైడిమర్రి విజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, జిల్లా నాయకులు కుందూరి



కోటిరెడ్డి, కంటు నాగరాజు, జనార్దన్ రెడ్డి, గుండా నాగరాజు, రంగనాథ్, బల్వంత్ సింగ్, జగన్ మరియు పాఠశాల విద్యార్థులతో పాటు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యోగతో సంపూర్ణ ఆరోగ్యం : సుల్తానాబాద్ ఎస్సై

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జూన్–21 వాయిస్ టుడే: ప్రతి ఒక్కరూ యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటారని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు, శనివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్ఐ శ్రావణ్ కుమార్ ప్రారంభించగా, ఇందులో భాగంగా యోగ ప్రాధాన్యతను వివరించారు, ప్రత్యేక యోగాసనాలపై యోగా నిపుణులు భానుజీ, ఆనందం, కట్ల రాజమౌళి, దేవరకొండ ప్రకాష్,గంధం రాజేష్ లు శిక్షణ ఇచ్చారు. ఇందులో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆయిల రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులు అమీరిశెట్టి రాజలింగం, సుంక వేణు, చొప్పరి సుమన్,కామని శ్రీకాంత్, ఎలిగేటి రమేష్, ఎలగందుల మల్లేశం, కందుకూరి కుమార్, కొలిపాక రవీందర్, ఉల్లంగుల శ్రీనివాస్, కొమురవెల్లి భాస్కర్, సాదుల సుగుణాకర్, రాజేంద్రప్రసాద్, పల్ల సురేష్, ఎల్లయ్య, గిర్ని పోషాలు, లింగమూర్తి, రమేష్, ప్రభాకర్,రామచంద్రం, సతీష్, కొమురయ్య, శ్రీనివాస్, వెంకటేశం, చంద్రమౌళి, రమణ, షేక్, రామకృష్ణ, రాజు, రాకేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కేలో ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు జరిగాయి, ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్, కోకో కోచ్ గెల్లు మధుకర్ , సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, పిఈటి ప్రణయ్, సత్యం, క్రీడాకారులు పాల్గొన్నారు. అలాగే వికాసం దివ్యాంగుల పునరావాస కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వెలుగు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు యోగ శిక్షణ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో వెలుగు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు లెక్కల నగేష్, మురళీకృష్ణ, మల్లేశం, సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మై భారత్ పెద్దపల్లి స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యం లో పెద్దపల్లి మహిళా జూనియర్ కళాశాలలో జరిగిన యోగ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, మై భారత్ పెద్దపల్లి ప్రతినిధి రేష వేణి మహేష్, అధ్యాపకులు, యూత్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఐపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు వలస నీలయ్య మాటేటి శ్రీనివాస్, జూపల్లి తిరుమలరావు, ఎర్రవెల్లి సుధీర్ రావు, తమ్మనవేణి సతీష్, పాఠశాల ప్రిన్సిపాల్ మాటేటి కృష్ణప్రియ, ఉపాధ్యాయులు, పీఈటీలు సత్యం, శివ, సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.







## యోగా దినోత్సవంలో పాల్గొన్న సీఐ చర మందరాజు

హుజూర్ నగర్ జూన్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి) : 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని హుజూర్ నగర్ టౌన్ హాల్ నందు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి చరమంద రాజు మరియు యోగ గురువు ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సీ ఐ చరమంద రాజు మాట్లాడుతూ ప్రపంచమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, విశ్వశాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ ఉద్దేశమని, విశ్వవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలు యోగ విశిష్టతను తెలుసుకొని ప్రతిరోజు యోగ సాధన చేస్తున్నారని తెలిపారు ప్రతిరోజు యోగా చేయటం ద్వారా మానసికంగా ఉల్లాసంగా ఉంటారని క్రమం తప్పకుండా యోగా చేయటం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని సాధన చేస్తూ ప్రశాంతమైన సమాజాన్ని పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్, ఐపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జూన్-21 వాయిస్ టుడే: : ప్రపంచానికి భారతీయ సనాతన ధర్మం అందించిన గొప్ప బహుమతి యోగ అని ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అన్నారు.సుల్తానాబాద్ లయన్స్ క్లబ్, ఐపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యోగా శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో సూర్య నమస్కారాలతో పాటు పద్మాసనం, చక్రాసనం, నౌకాసనం, భుజంగాసనం, హలాసనం, కపాల బంధనం వంటి పలు రకాల యోగాసనాలు వేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్, క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచానికి భారతీయ సనాతన ధర్మం అందించిన గొప్ప బహుమతి అని, యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా శారీరకంగా, మానసికంగా తనకు తాను తెలుసుకొని ప్రకృతితో మమేకమయ్యే ఒక గొప్ప సాధనమని తెలిపారు. ఆధునిక జీవన విధానంలో ఒత్తిడి, మానసిక ఆందోళనలతో సతమతమవుతున్న విద్యార్థులకు మనసును ప్రశాంతంగా ఉంచి అశాంతిని తగ్గిస్తుందని, అంతేకాకుండా విద్యార్థులు తమ భావోద్వేగాలను నియంత్రించుకోవడానికి, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి యోగా ఒక వరం లాగ ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు విద్యార్థినీ విద్యార్థులకు అరటిపండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, జూపల్లి తిరుమల్ రావు, ఎరబెల్లి సుధీర్ రావు, తమ్మనవేణి సతీష్, పాఠశాల ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల తో పాటు పిఈటిలు సత్యం,శివ,సతీష్ మమత,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..

# చిట్టచివరి పేదవాడికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే మోదీ ప్రభుత్వ లక్ష్యం

## వికసిత్ భారత్ సంకల్ప సభలో పాల్గొన్న బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీ బైరి శంకర్ ముదిరాజ్



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 22 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని గోదాం గడ్డ సుభాష్ నగర్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి అయిన సందర్భంగా బీజేపీ వికసిత్ భారత్ సంకల్ప సభ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించి, వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీ బైరి శంకర్ ముదిరాజ్ హాజరై, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ గత 11 సంవత్సరాలలో సేవ, సుపరిపాలన మరియు పేదల సంక్షేమ మార్గంలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అద్భుత నాయకత్వంతో భారత్ ప్రతి సవాల్ను ధైర్యంగా ఎదుర్కొంది. మన సైనికుల సాహసంతో సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయన్నారు. ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితుల్లో ఉన్నప్పటికీ భారత్ అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ ఆర్థిక శక్తిగా ఎదుగోతుందని తెలిపారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ మరియు సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్ అనే మంత్రంతో ప్రతి పౌరుడిని అభివృద్ధి బాటలోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. దేశం మొత్తం వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునే దిశగా ఏకతాటిపై ముందుకు సాగుతోంది. అంత్యోదయ తత్వంతో ప్రభుత్వం మోదీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 81 కోట్ల మందికి ఉచిత బియ్యం, స్వచ్ఛ భారత్ ద్వారా 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా ఆరోగ్యం, గౌరవం పెరిగిందని, ముద్ర యోజన, పీఎం స్వనిధి ద్వారా అట్టడుగు వర్గాల వారికి పెద్దయెత్తున ఆర్థిక సహాయం మోదీ ప్రభుత్వం అందజేసిందని తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ గారి నాయకత్వంలో భారత రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగి 23,622 కోట్లకు చేరాయని, ప్రచండ హెలికాప్టర్, ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, బ్రహ్మోస్ వంటి స్వదేశీ అభివృద్ధి చేసిన ఆయుధాలను సైనికులు విజయవంతంగా వినియోగించారన్నారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్ తో భారత సైనిక దళాలు పాక్ ఆక్రమిత కాశ్మీర్ మరియు పాకిస్తాన్ ప్రాంతంలో 9 ఉగ్రవాద శిబిరాలు, 11 ఎయిర్ బేస్ లను ధ్వంసం చేసి, దేశ సైనికులు ధీరత్వాన్ని చూపారని, భారతీయలతో యుద్ధం చేయలేకా పాకిస్థాన్ తోక ముడిచిదన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశ భద్రతపై దృఢమైన మార్పు వచ్చిందని, సైనికులకు మా ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చి, శత్రు దేశాన్ని గడగడ వణికించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, బీజేపీ సీనియర్ నాయకులు బొనగిరి రవి, వెల్దండి సంతోష్,కాదాసు నర్సయ్య, దీపికా, బోడిగే వెంకటేష్, ఆశాడపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కార్యదర్శి వేల్పుల నాగార్జున్, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, అక్కన్నపేట మండల కార్యదర్శి రాకేష్ రెడ్డి, బానోతు అనిల్ నాయక్,బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు రైనా నాయక్, బీజేవైయం ఉపాధ్యక్షులు బొప్పిశెట్టి సాయికుమార్, కాంసాని లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు పోగుల శేఖర్, బుర్ర రాజు, మల్లం ప్రశాంత్, ఎర్రబెల్లి ప్రశాంత్, జేరుపోతుల ఎల్లయ్య, నాయకులు దొంతరబోయిన సంతోష్, దాసరి లక్ష్మీ నారాయణ, వొద్దుల అశోక్, బీసా శ్రీకాంత్, నంగునూరి బాలయ్య, నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యోగాతో మానసిక ఉల్లాసం..

హుజూర్ నగర్ జూన్ 21( వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ నగర్ పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి ప్రకాష్, పాఠశాల ప్రిన్సిపల్ మురగన్ లు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసికంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండ యోగా చేయటం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని,రోగ నిరోధక శక్తి పెరిగి అనారోగ్య సమస్యలని ఆదిగమించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్, హరీష్, రాజు ,సైదులు, హైమావతి ,అరుణ, సంధ్య, ఝాన్సీ ,స్రవంతి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు..

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జూన్ 21 వాయిస్ టుడే: ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండల న్యాయ సేవ అధికార సంస్థ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి పట్టణానికి చెందిన యోగా మాస్టర్ యెల్లే మల్లేశం వివిధ యోగ ఆసనాలు నేర్పించి వ్యాయామం చేయించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా శరీరం లోని అన్ని అవయవాలకు వ్యాయామం జరుగుతుందని, ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. యోగా చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు దరిచేరవని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా మాస్టర్ ఎల్లె మల్లేశం ను జడ్జి దుర్గం గణేష్ తో పాటు న్యాయవాదులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతి రెడ్డి ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య , ఎజీపీ దూడం ఆంజనేయులు న్యాయవాదులు టీ.కే సత్యనారాయణ, మాదూరి ఆంజనేయులు, ఆకారపు సరోత్తం రెడ్డి, వోడ్నాల రవీందర్, అవునూరి సత్యనారాయణ, కోడం అజయ్, జోగుల రమేష్, చీకటి సంతోష్, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, గుడ్ల వెంకటేష్, కోర్టు సిబ్బంది , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# నిరుద్యోగులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలి: కళాశాల ప్రిన్సిపల్ విజయ



సిద్దిపేట జిల్లా : హుస్నాబాద్ కేంద్రంలోని బెజ్జంకి సాంఘిక సంక్షేమ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పదవుల కోసం అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయ తెలిపిన ప్రకారం, Mathematics మరియు English సబ్జెక్టుల బోధన కోసం M.Sc (Mathematics) లేదా M.A (English) తో పాటు B.Ed పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ అసలు విద్యాసర్టిఫికెట్లతో పాటు ఈ నెల 24-06-2025 న హుస్నాబాద్‌లోని సాంఘిక సంక్షేమ కళాశాలలో నిర్వహించనున్న డెమో క్లాసుకు హాజరు కావాలని ప్రిన్సిపల్ విజ్ఞప్తి చేశారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

## విస్డం హై స్కూల్ కరస్పాండెంట్ ఏ.ఎం రాజురెడ్డి

## విస్డం హైస్కూల్లో ఘనంగా యోగ డే వేడుకలు



రాయికల్ ( వాయిస్ టుడే) : రాయికల్ పట్టణంలోని విస్డం హై స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులచే యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం ఏరోబిక్స్ నిర్వహణ జరిగినది .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, శారీరక, మానసిక ఆధ్యాత్మిక సామర్థ్యాన్ని పెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగాను మించిన సాధనం మరొకటి లేదని మానసిక ప్రశాంతతకు యోగాభ్యాసం చాలా అవసరమని, శ్వాసని మెరుగుపరచడంలో యోగా చాలా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకి యోగ ఒక దినచర్యగా మారాలని దీని ద్వారా విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరిగి మెదడు మరింత చురుకుగా పనిచేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు యోగ 2025 ఆకృతిలో కూర్చుని అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎద్దండి నివేదిత రెడ్డి యోగ శిక్షకులు మచ్చ దేవదాస్, హర్ష మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్ట్రీట్ వెండర్ ఫుడ్ ఫెస్టివల్



రాయికల్(వాయిస్ టుడే) : రాయికల్ పట్టణంలోని మార్కెట్ ప్రాంగణంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యం లో అమృత్ 2.0 వందరోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం స్ట్రీట్ వెండర్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు వివిధ పిండి వంటకాలను ప్రదర్శించారు. కొంతమంది ఆ పిండి వంటకాలను కొన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, మెప్మా టిఎంసి శరణ్య, మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో యోగా గురువుకు సన్మానం

కోదాడ , జూన్ 21(వాయిస్ టుడే ప్రతినిధి) : అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శనివారం నాడు కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా భవాని నగర్ వాసి వేనేపల్లి ప్రసాద్ కోదాడ లో ఉచిత యోగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు అన్నారు.వారిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వేనేపల్లి ప్రసాద్ మాట్లాడుతూ యోగా వలన బీపీ ,షుగర్, థైరాయిడ్,కిడ్నీ,వెన్నెముక సమస్యలను అధిగమించవచ్చు అన్నారు. ప్రజలు ఉచిత యోగా శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్ ,జడ్ సి వంగవీటి నాగరాజు, ఆర్ యస్ బోనాల సైదారావు ఉపాధ్యక్షులు రంగా కోటేశ్వరరావు,వాసవి యూత్ క్లబ్ సెక్రటరీ అఖిల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చిన తర్వాతనే ఓట్లు అడగటానికి వస్తా

## పినపాక నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 21 : అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చిన తర్వాతనే మళ్లీ ఓట్లు అడగటానికి ప్రజల వద్దకు వస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం పినపాక నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆళ్లపల్లి గుండాల మండలాల్లో మంత్రి విస్తృతంగా పర్యటించి పలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా గుండాల మండలం జగ్గు తండా గ్రామం నుండి లక్ష్మీదేవి పల్లి వరకు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆళ్లపల్లి మండలం ఆళ్లపల్లిలో నూతనంగా మూడు కోట్ల 35 లక్షల రూపాయలతో నిర్మించిన కస్తూరిబా గిరిజన బాలికల పాఠశాల వసతి గృహం 82 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీ గోడను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆళ్లపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులైన బత్తిని శ్రీలత భర్త శ్రీధర్ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 227 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుండాల మండలం మామ కన్ను గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 20 లక్షల నిర్మాణ వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. గుండాల మండలం లింగగూడెం గ్రామం లో చీమల గూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఇప్పల గుంపు వరకు కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుండాల మండలంలో చిన్న ముత్తయ్య తండ్రి మల్లయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి గుండాల మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 16 మందికి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిందని, పేద తల్లిదండ్రులకు వారి పిల్లలను చదివించాలని కోరిక ఉన్నప్పటికీ చదివించుకోలేని దుస్థితి గత ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యాధునిక సదుపాయాలతో పేదవాడి పిల్లల భవిష్యత్తు ఆశయాలు నెరవేర్చే విధంగా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని మంత్రి అన్నారు. బోధన బోధనేతర సిబ్బంది తక్కువ వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి వచ్చింది అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత కచ్చితంగా వారి యొక్క సమస్యలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. గత సంవత్సరంలో పదవ తరగతి లో 100% ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేసిన ఆళ్లపల్లి కస్తూరి బా గిరిజన వసతి గృహ పాఠశాల సిబ్బందిని మంత్రి అభినందించారు. సిబ్బందికి కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం చూసుకుంటుందని, పేద విద్యార్థులు వారి భవిష్యత్ ఆశయాలను సాధించే విధంగా విద్య నేర్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం పేదోడి కష్టాలను పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పరుస్తూనే, గత ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తూ, ఈ ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదవారికి మెరుగైన వైద్య సహాయం కోసం 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు, పేద విద్యార్థుల సంక్షేమానికి 40 శాతం మిస్ చార్జీల పెంపు విద్యార్థుల కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచింది ఈ ఇందిరమ్మ ప్రభుత్వమే అని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా ఈ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చెల్లిస్తూనే సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇచ్చిన ఘనత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిది అని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో 17 వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 10 నెలల్లో 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందన్నారు. రైతుబంధు ద్వారా గత ప్రభుత్వం ఎకరానికి రెండు పంటలకు పదివేల రూపాయలు ఇస్తే ఈ ప్రభుత్వం 12000 రైతు భరోసా ఇస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బొమ్మ ఇళ్లను చూపించి ప్రజలకు మాయమాటలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చిందని, పేదల సొంతింటి కలను నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇండ్లకు ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఇస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం లో 4,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా వాటికై 225 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. ఇంకా మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, చేసిన తర్వాతనే ఓట్లు అడగటానికి వస్తామన్నారు. ఆడబిడ్డ లేదా ఏ పేదవాడు ఇల్లు రాలేదని అసంతృప్తి చందనవసరం లేదని అర్హులైన ప్రతి పేదవాడికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఇది ఆరంభం మాత్రమే అని మంత్రి తెలిపారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ఆళ్లపల్లి నుండి అనిశెట్టిపల్లి వరకు 36 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 110 కోట్ల నిర్మాణ వ్యయంతో వచ్చే నెలలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. రేగళ్ల నుండి మర్కోడు డబుల్ రోడ్డు నిర్మాణం ఆళ్ల పల్లి మండలం నుండి కొత్త వెంకటాపురం త్రీఫేస్ కరెంటు లైన్ లో మంజూరు చేపడతామన్నారు. పేదల కష్టం తీర్చడానికి ఏర్పడిన ఈ ప్రభుత్వంలో ఎంతో కాలం నుండి సాగు చేస్తున్న వారికి ఇటువంటి ఇబ్బందులు కలగా చేయవద్దని ఏదైనా సమస్యలు ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తారని మంత్రి తెలియజేశారు.

# రివ్యూ : కుబేర

ఆర్టిస్ట్స్ : అక్కినేని నాగార్జున, ధనుష్, రష్మిక మందన్నా, జిమ్ సర్ఫ్, సయాజీ షిండే, సునయన, దలిప్ తాహిల్ తదితరులు ఎడిటర్ : కార్తీక్ శ్రీనివాస్ సంగీతం : దేవీ శ్రీ ప్రసాద్ సినిమాటోగ్రఫీ : నికేత్ బొమ్మిరెడ్డి నిర్మాతలు : సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహర్ రావు, అజయ్ కైకాల రచన, దర్శకత్వం : శేఖర్ కమ్ముల

వాయిస్ టుడే:హైదరాబాద్

కధ : "కుబేర రివ్యూ "

వాయిస్ టుడే: హైదరాబాద్

డైరెక్టర్ శేఖర్ కమ్ముల సృష్టించిన ఒక కొత్త ప్రపంచం – అక్కడ ప్రపంచంలోని అపరకుబేరులు, తినడానికి తిండిలేని బిచ్చగాళ్ళు ఉంటారు.




అవినీతిని, అన్యాయాలను తట్టుకొని ఓ నిరుపేద – బిచ్చగాడు– "బతకడం కోసం బతుకు.." అంటుంటే దాదాపుగా 3 :01 నిమిషాలు శేఖర్ కమ్ముల ఓ కొత్త ప్రపంచానికి తీసుకెళ్ళాడు. ఇది సినిమాలా అనిపించదు ఓ బిచ్చగాడి జీవన పోరాటంలా ఉంటుంది. మూడుపూటలా తిండి, పడుకోవడానికి ఓ ఇల్లు ఉన్నా.. చాలామంది డిప్రెషన్.. డిప్రెషన్ –డిప్రెషన్ – అని ఎప్పుడూ ఏడుస్తుంటారు. అసలు ఆకలి అంటూ ఉండే చోట – డిప్రెషన్లకి చోటు ఎక్కడుంది??? ఈ సైక్రియాట్రిస్టులకి / సైకాలజిస్టులకి డిమాండ్ ఎక్కడుంటుంది ? "అన్నీ ఎక్కువైన చోట వచ్చేదే డిప్రెషన్." ఈ డిప్రెషన్ అని ఫాన్సీ ఉన్న వాళ్ళు మాత్రం ఈ మూవీ మిస్ అవ్వకుండా చూడాలి. కొంతమంది జీవితాలతో పోలిస్తే మనం అందరం కూడా ఎంత అదృష్టవంతులమో ఈభూమ్మీద అర్థం అవుతుంది. స్టార్ట్ యాక్టర్ "ధనుష్" ఎక్కడా కనిపించడు. ఈ క్యారెక్టర్ ఒప్పుకున్నందుకు ధనుష్ ని మనస్ఫూర్తి గా మెచ్చుకోవాలి. నిజం గానే అన్ని భాషల్లో రిలీజ్ చేయడానికి అర్హత ఉన్న కథ, స్క్రిప్ట్, నటుల పెర్ఫార్మన్స్. కొన్ని సీన్స్ రియాలిటీ కి దూరం గా అనిపించినా సినిమాటిక్ లిబర్టీ అనుకోవాలి– బాగున్నాయి కూడా – అడ్జస్ట్ అవ్వొచ్చు. నాగార్జున, రష్మిక కూడా బాగా చేసారు. దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకి ప్రాణం పోశాడు. కొంచం లాగ్ ఉంది – కొన్ని సీన్లలో– వాటికి కూడా దేవి తన మ్యూజిక్ తో మ్యాజిక్ చేసి జీవం తెచ్చాడు. కొన్ని డైలాగ్స్ కి కన్నీళ్లు వస్తాయి. అశ్లీల దృశ్యాలు, వయోలెన్స్ లేకుండా ఈ మధ్య సినిమాలు రావడం లేదు అనుకున్న తరుణంలో ఇదొక మంచి సినిమా శేఖర్ కమ్ముల గారి నుంచి. సినిమాను ఒక 'ఎమోషనల్ ప్రయాణం'గా చూడాలనుకునే వాళ్లకు శేఖర్ కమ్ముల చిత్రాలు ఎప్పుడూ వెల్కమ్ చెబుతుంటాయి.

కథలోకి వెళితే– గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ సీఈవో నీరజ్ మిత్ర (జిమ్ సర్ఫ్), ప్రపంచ ధనవంతుడిగా నిలవాలనేది జీవితాశయం. తన గ్లోబల్ అజెండాతో, కేంద్ర ప్రభుత్వ "ఆపరేషన్ సాగర్" ప్రాజెక్ట్‌ను తన స్వలాభం కోసం వాడుకోవాలనుకుంటాడు. అందుకోసం రాజకీయ నాయకుడు సిద్ధప్పతో రూ.లక్ష కోట్ల బ్లాక్ %ట% వైట్ డీల్ కుదుర్చుకుంటాడు. అయితే లక్ష కోట్లు చేతులు మారటం అంటే సామాన్యమైన విషయం కాదు కదా. అందుకే ఈ భారీ లావాదేవీని ఏ ఇబ్బంది జైల్లో ఉన్న మాజీ సీబీఐ అధికారి దీపక్ తేజ్ (నాగార్జున) సహాయాన్ని తీసుకుంటాడు. అందుకోసం దీపక్ ని బయటికి తెస్తే, దీపక్ నలుగురు బిచ్చగాళ్ల ద్వారా విదేశాల్లో ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి డబ్బు ట్రాన్స్ఫర్ ప్లాన్ చేస్తాడు. అయితే డీల్ పూర్తికాగానే, బిచ్చగాళ్లను ఖతం చేయాలన్న నీరజ్ ప్లాన్. అంతా సవ్యంగా జరుగుతుంది అనుకున్న ట్లే జరుగుతుంది అనుకుంటే– ఒక్క బిచ్చగాడు –దేవా (ధనుష్) తప్పించుకుంటాడు. ఇక్కడినుంచి మనిషి లోని పాశవిక ఆట డబ్బు కోసం మొదలవుతుంది. కుబేర" స్క్రీన్‌ప్లే పరంగా ఒక అర్బన్ పొలిటికల్ థ్రిల్లర్ – అర్బన్ పొలిటికల్ కరప్షన్, జాతి వనరుల దోపిడీ. మానవ జీవితాల విలువల్ని లెక్కచేయని వ్యవస్థలపై సంధించిన ప్రశ్నల సమాహారం – సమాధానం మాత్రం దొరకదు. శేఖర్ కమ్ముల అంటే లవ్ స్టోరీస్ కి బ్రాండింగ్ – కుబేర సినిమా లో మాత్రం మనకి తెలిసిన "శేఖర్ కమ్ముల" మాయం అయ్యాడు. నాగార్జున ఈ సినిమాలో తన అనుభవాన్ని పూర్తిగా చూపించగలిగారు. ఇటీవల కాలంలో ఆయనకు లభించిన బెస్ట్ పాత్రల్లో ఇదొకటి అని చెప్పొచ్చు . ఫైనల్ గా కుబేర – మధ్య లో కొంచం విసుగు తెప్పించినా కూడా – క్లీన్ సినిమా, మంచి నటుల సహజత్వాన్ని చూడాలి అనుకునే వాళ్ళకి , నచ్చే ఒక మంచి సినిమా. సినిమా చూసిన తర్వాత చివరికి అనిపించేదేమిటంటే – "మనం కూడా అడుక్కునే వాళ్ళమే అని అర్థం అవుతుంది."

**- సత్య కేశరాజు**

**రేటింగ్ : 3/5**

# ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముగాస్తున్న డీఈవో

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి
## డీఈవో దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు




సూర్యాపేట : సూర్యాపేట జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ కి పాల్పడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవడంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో ) నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులో శనివారం డీఈవో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై పది రోజులు కావస్తుందని, ఆయా విద్యాసంస్థలు దోపిడి కేంద్రాలుగా మారాయి అన్నారు. టెక్నో ఈ టెక్నో ఒలంపియాడ్ తోక పేర్లతో నిబంధనలకు విరుద్ధంగా తల్లిదండ్రులను మోసగించి వివిధ ఫీజుల పేరుతో వేలాది రూపాయలు అక్రమంగా దండుకుంటున్నారన్నారు. పాఠశాలలో దుకాణాలు తెరిచి పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్, షూ బెల్ట్ , బ్యాగులు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. ప్రతిదీ మా పాఠశాలలోనే తీసుకోవాలని జులుం చేస్తున్నారన్నారు. ఏ ఒక్క పాఠశాలలో కూడా కనీస ప్రమాణాలు ప్రభుత్వ నిబంధనలను పాటించడం లేదని, అర్హత కలిగిన టీచర్లు, ల్యాబ్స్ లైబ్రరీ గ్రౌండ్, టాయిలెట్ సరిపడా తరగతి గదులు కనీస మౌలిక వసతులు లేవన్నారు. ఇటీవల కాలంలో పుట్టగొడుగుల్లా పాఠశాలలు వెలిశాయని ఏ ఒక్క పాఠశాలకు కూడా అనుమతులు లేవన్నారు. విద్యాశాఖ అధికారి కనుసైగలలో అనుమతులు లేకుండా పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. ఫిట్నెస్ లేని ప్రైవేట్ బస్సులలో విద్యార్థులను పాఠశాలలకు తరలిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఎన్నోమార్లు విద్యాశాఖ అధికారి ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లిన ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు మండిపడ్డారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల నుండి ముడుపులు తీసుకొని ఆ పాఠశాలలకు కొ మ్ము కాస్తున్న విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. నిబంధనలను పాటించని ఆయా పాఠశాలలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో స్పష్టం చేయాలన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేసి అధిక ఫీజులను నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పులుసు శ్రవణ్ కుమార్, రేపల్లె అజయ్, పల్లెపంగా శివ, విద్య గిరి వేణు, అరుణ్, గోపి, జనార్దన్, చింటూ, సోహెల్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ

## మానవత్వం చాటుకున్న ఏఎస్ఐ మామిడాల సూర్య నారాయణ

ముదిగొండ మండలం జూన్ 21 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో శనివారం ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు ముదిగొండ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న మామిడాల సూర్య నారాయణ భద్రాద్రి కొత్తగూడెం సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ పై వెళ్తూ గతంలో విధులు నిర్వహిస్తూ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఏదైనా సాయం చేయాలని భావించి ఒకటి నుంచి అయిదవ తరగతి చదివే విద్యార్థులు అందరికీ వారి సతీమణి చేతుల మీదుగా స్టీల్ భోజన ప్లేట్లు,గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యనుభ్యసించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎంతో విద్యను అభ్యసించి కాంపిటీషన్‌లో గెలుపొంది ఉపాధ్యాయులుగా వచ్చారని..ప్రైవేట్ తో పోల్చుకుంటే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారని, ప్రతి విద్యార్థి చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు



ప్రోత్సహించడానికి భద్రాద్రి కొత్తగూడెం సబ్ ఇన్స్పెక్టర్ మామిడాల సూర్యనారాయణ సహాయం ప్రశంసనీయమని అన్నారు అనంతరం పాఠశాల సిబ్బందితో కలిసి వారిని శాలువాతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హరిత సేనలో భాగంగా రత్నంపేట గ్రామంలో మొక్కలు నాటిన బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు గురజాల కోటి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 21 : గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా హరిత సేన కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం రత్నంపేట గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో మొక్కలు నాటిన బిఆర్ఎస్ పార్టీ నాయకు గురజాల కోటి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా యొక్క జన్మదినం సందర్భంగా హరిత సేనలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది జోగినిపల్లి సంతోష్ కుమార్ రానున్న భావితరాల భవిష్యత్తు కోసం పర్యావరణ పరిరక్షణ బాగుండాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు అందులో భాగంగా నా వంతుగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




# కొండాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ గా కైలా రాజేందర్‌రెడ్డి నియామకం

కొండాపూర్:హైదరాబాద్ : భారతీయ జనతా పార్టీ కొండాపూర్ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక. భారతీయ జనతా పార్టీ కొండాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ గా కైలా రాజేందర్ రెడ్డి కి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ రవి కుమార్ యాదవ్ మరియు కొండాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ అరవింద్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి , అచ్యుత్ రెడ్డి, డివిజన్ మాజీ ప్రెసిడెంట్ ఆంజనేయులు , సాయి సుకుమార్ పటేల్, రాము యాదవ్ ,జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.




# విజయవాడలో ఘనంగా అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం

## ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ఎన్టీఆర్ జిల్లా(విజయవాడ) : గృహ కార్మికులకు ప్రత్యేక చట్టం అమలు చేయాలని మాంట్ పోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ బ్రదర్ వర్గీస్,సిస్టర్స్ జెనస్టెన్ లొలిత ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు.. విజయవాడలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ కోర్టు తీర్పు ను అమలు చేయాలని కోరారు..విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 200 వందల కార్మికులు హాజరయ్యారు, వారి సమస్యలను సమావేశంలో వివరించారు.గృహ కార్మికుల కు ప్రత్యేక భద్రత చేకూరేవిధంగా సంక్షేమ బోర్డును స్థాపించాలని,ప్రభుత్వం ధ్వారా గృహ కార్మికులకు సంక్షేమ పథకాలను అందేవిధంగా కార్మికసహకరించాలని లేబర్ మినిస్టర్ వాసం శెట్టి సుభాష్ ,డిపార్ట్మెంట్ అడిషనల్ సెక్రెటరీ ఐఏఎస్ గంధం చంద్రుడు,ప్రిన్సిపల్ సెక్రటరీ శేషగిరి బాబు, ఉన్నతాధికారులకు మాంట్ పోర్ట్ ప్రతినిధులు, డొమెస్టిక్ కార్మికులు తరుపున వినతిపత్రం అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ పి డి డబ్ల్యు కన్వీనర్ సిస్టర్ లిఫి, జోసఫ్,వాసు,ఫీల్డ్ కో ఆర్డినేటర్స్ జ్యోత్న్స,లక్ష్మీ ప్రియ,ఉమా మహేశ్వరీ, యూనియన్ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



# యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం

## సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వరరావు..
## లోక్ అదాలత్ లో అప్పీల్ ఉండదు.
## జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్..

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి 21 జూన్.. : లోక్ అదాలత్ లో పరస్పరం రాజీ చేసుకున్న కేసుల్లో అప్పీల్ ఉండదు అని జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో వారు మాట్లాడుతూ... కేసుల విచారణలో ఇరు పార్టీలు లోక్ అదాలత్ లో రాజీ పడటం వలన ఇరు పార్టీలు కూడా పై కోర్టుకి వెల్లే అవకాశం లేదన్నారు. దీనివల్ల కేసుల్లో శాశ్వత పరిష్కారం తో పాటు,సత్వర న్యాయం లభిస్తుందన్నారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో భారీ సంఖ్యలో కేసులు పరిష్కారం కావడంలో కృషి చేసిన న్యాయవాదులకు మరియు పోలీసులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్,ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్,స్పోర్ట్స్ సెక్రటరీ బిగుల్లా శంకర్,లైబ్రరీ సెక్రటరీ పులి నర్సయ్య,లోక్ అదాలాత్ సభ్యులు జేడి సుధాకర్,కాజీపేట స్రవంతి, రాజేష్ శెట్టి, మ్యాన నరహరి,నీరటి రమణ, గడ్డం ప్రశాంత్ రెడ్డి, బత్తుల భరత్,సంగం సాగర్,బార్ అసోసియేషన్ సభ్యులు,కోర్టు సిబ్బంది ఉన్నారు.

**లోక్ అదాలత్ లో మొత్తం 207 కేసుల పరిష్కారం....**

శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో మొత్తం 207 కేసులు పరిష్కారం అయినట్టు సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ చెర్మన్ డి. నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీనియర్ సివిల్ కోర్టులో 4 కేసులు, జూనియర్ సివిల్ కోర్టులో 203 కేసుల్ని ఈ రోజూ తీసివేసినట్టు చెప్పారు.203 కేసుల్లో 96 కేసులు ఎస్టీసి ఉన్నట్టు తెలిపారు.